జనవరి - 2019

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

చందా వివరాలు :

సంవత్సర చందా రూ. 200/-
పోషక చందా రూ. 1500/-
జీవితచందా రూ. 5000/-

చిరునామా :

ఎడిటర్, పరిశుద్ధత
పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లోపేట, 6వలైను
ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా
ఫోన్: 08592-231281
సెల్ : 9704255416

బ్యాంక్ అకౌంట్ వివరాలు :

A/c Name: **K. Joseph**
A/c No.: **10957380353**
Bank: SBI Main Branch, Ongole
IFSC Code : SBIN0000890

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| తిమోతి | కొడవటికంటి | 03 |
| నూతన జీవనము | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 05 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 06 |
| హాగరు | శ్రీమతి రేచల్ జోసఫ్ | 08 |
| మదర్ తెరీసా | బ్రదర్ కె. సామ్రాట్ | 09 |
| సువార్తికురాలు సాక్ష్యము | | 11 |
| దేవుడు-సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 13 |
| విశ్వము | రిబ్కా విక్రాంత్ | 14 |
| ప్రేమ శ్రేష్ఠమైనది | సాక్ష్యము | 16 |
| బైబిలు కథలు-మోషే మామయ్య కథలు | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 18 |
| క్రొత్త కోణాలు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 24 |



INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

EVANGELISM
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

RELIEF
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

ఈ నూతన సంవత్సర పండుగకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రపంచంలోని ఉన్న మతాలన్నిటికి వారికి సంబంధించి ఏదో ఒక పండుగ ఉంటుంది. హిందువులకి సంక్రాంతి, దసరా అని, ముస్లీంలకు రంజాన్ అని, క్రైస్తవులకి క్రిస్మస్ అని, ఇంకా ఇతర మతాల వారికి కూడా వారి వారి పండుగలు ఉంటాయి. అయితే ప్రపంచంలో అన్ని మతాల వారు, అన్ని దేశాల వారు సంయుక్తంగా చేసుకొనే పండుగే ఈ నూతన సంవత్సర పండుగ. ఈ నూతనము అనేది ఒక్క రోజుకి సంబంధించింది మాత్రమే, మరలా నూతన సంవత్సరము వచ్చే దాకా అంతా పాతగానే ఉంటుంది. మనుషుల్లో ఏ మాత్రం మార్పు రాదు. నిత్యము నూతనంగా ఎవరూ ఉండరు. అయితే ఎవరైతే క్రీస్తునందు ఉంటారో వారు మాత్రమే నిత్యము నూతనంగా ఉంటారు. "ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" 2కొరింథీ.5:17. కాబట్టి మనం క్రీస్తులో లేనట్లయితే ఎన్ని నూతన సంవత్సర పండుగలు చేసుకున్నా మనలో నూతనత్వం ఏ మాత్రం ఉండదు. సంవత్సరాలు గడిచేకొద్ది క్రీస్తు రెండవ రాకడ సమీపమౌతుందని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి. క్రీస్తును ఎదుర్కొనేందుకు, ఆయనతో పరలోకరాజ్యమునకు వెళ్ళటానికి తగినంత విశ్వాసము సంపాదించుకోవాలి. 'మనుష్యకుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమి మీద విశ్వాసము కనుగొనునా?' అని యేసుక్రీస్తు లూకా సువార్త 18:8లో స్వయంగా చెప్పియున్నాడు. అంటే అంత్యదినాలలో మనుష్యులందరూ ఈ లోకానికి బానిసలై దేవుని యందలి విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం వుంది కాబట్టి ప్రతి ఒక్కరూ యేసుప్రభువు భూమి మీదకి వచ్చునప్పుడు ఆయన గుర్తించగలిగేటంత విశ్వాసము కలిగియున్నామో లేదో ప్రతిరోజూ తమ విశ్వాసాన్ని పరీక్షించుకోవాలి. ప్రభువు యొక్క కృప ఈ నూతన సంవత్సరంలో మీకు మీ కుటుంబాలకు తోడుగా వుండును గాక! ఆమేన్.

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# తిమోతి

12

## (అపొస్తలుడు మూడవభాగం)

- కొడవటికంటి

థెస్సలొనీక నుండి తిరిగి వచ్చిన తిమోతి అక్కడి విశ్వాసులచే చాలా ప్రశ్నలు తీసుకొని వచ్చాడు. అందువల్ల రెండవ పత్రిక వ్రాసి మరలా తిమోతి చేత థెస్సలొనీకకు పంపించాడు.

ఒక విశ్రాంతి దినాన యూదులలో మనఃస్పర్ధలు వచ్చాయి. సమాజ మందిరంలో బోధిస్తున్నప్పుడు కొందరు యూదులు పౌలును ఎదిరించారు. అందువల్ల పౌలు మందిరం నుండి బయటికి వచ్చి "మీ నాశనానికి మీరే ఉత్తరవాదులు, నేను నిర్దోషిని ఇకమీదట అన్యజనుల యొద్దకు పోదును" అని ఇంటికి బయలు దేరాడు. అక్కడ ఉన్న యూదులలో ఇద్దరు పౌలు మీదికి దొమ్మికి దిగారు. పౌలు ఇంటికి వచ్చి చాలా నిరుత్సాహపడ్డాడు. ఇంతకు ముందు ఇటువంటి ఇబ్బంది వస్తే పెద్దవాడైన సీలతో తర్జన చేసేవాడు. ఇప్పుడు కొరింథును వదలి మేము థెస్సలొనీకకు వెళ్ళాలనుకున్నామని సూచాయగా అకులతో అన్నాడు. అకుల ప్రిస్కిల్ల బహు వ్యధచెంది ఉపవాస ప్రార్థనలతో ఆ రాత్రి గడిపారు.

ఉదయాన పౌలు నిద్రలేచి అకులను పిలిచాడు. తిమోతి నిలబడి ఉన్నాడు. అకులతో ప్రిస్కిల్ల కూడ గదిలోకి వచ్చింది. వారు రాగానే పౌలు వారి ముఖాల లోకి చూస్తూ ఉన్నాడు. వారికి ఏమీ అర్థంకాలేదు. పౌలు ముఖంలో క్రొత్త వెలుగు చూస్తున్నారు. "ఈ వేకువ జాము ప్రార్థనలో ప్రభువు కనిపించాడు" అని అనగానే తిమోతి, అకుల, ప్రిస్కిల్ల ఉలిక్కిపడి పౌలు ముఖంలోకి చూశారు. "ప్రభువు కనిపించి నీవు భయపడక మాట్లాడుము, మౌనముగా ఉండకుము, నేను నీకు తోడైయున్నాను. నీకు హాని చేయుటకు నీ మీదికి ఎవడును రాడు. ఈ పట్టణంలో నాకు బహు జనము న్నదని చెప్పాడు" అని అన్నాడు. వెంటనే అకుల ప్రిస్కిల్ల అక్కడే మోకరించి ప్రభువును స్తుతించటం ప్రారంభించారు. గతరాత్రి వారి ప్రార్థనకు ఫలితం వెంటనే దొరికింది. ఒకరోజు తీతు వచ్చాడు. తీతును చూడగానే పౌలు ఎంతో అలసట తీరిన వానివలె కనిపించాడు. అంతియొకయ సంఘము యొక్క మంచి సమాచారం చెప్పాడు. అయితే ప్రతి సంఘంలోను యూద క్రైస్తవుల వలన చిక్కులు విస్తరిస్తున్నాయని చెప్పాడు. ఆ మరుసటి ఉదయం తిమోతి, తీతు కలసి యూస్తు ఇంటికి వచ్చి పౌలు ఇకను సమాజ మందిర ములో ప్రవేశించరు గనుక ప్రభువు దినమైన ఆదివారాలలో మీ ఇంట్లోనే ఆరాధన జరుప నిశ్చయించారు అని చెప్పారు. యూస్తు వెంటనే సొస్తెనేసును క్రిస్పును పిలిచి అందరూ కలిసి పౌలు యొద్దకు వచ్చారు. ఆ విషయం చాలాసేపు మాట్లాడారు. ఆ మరుసటి ప్రభువు దినాన యూస్తు ఇంటి యొద్ద ఆరాధన ప్రారంభమైనప్పుడు ఇరవై మంది మాత్రమే ఉన్నారు. కాని తరువాత ఆదివారంలోగా ఈ సంగతి తెలిసినందువల్ల సమాజమందిరంలో ప్రవేశింప నిష్టపడనివారు యూదులచే ద్వేషింపబడినవారు ప్రభువుని ప్రేమించేవారు అనేకులు వచ్చారు. ఇక యూస్తు ఇల్లు సరిపోలేదు. సొస్తెనేసు యొక్క విడిది గృహం చాలా పెద్దదైనందువల్ల ప్రభువు దినమైన ఆదివారాన శిష్యులు సమాజంగా కూడనారంభించారు. ఒక సంవత్సరం లోపల ప్రతి ప్రభువు దినాన బాప్తిస్మములు ఇస్తున్నారు.

నెలలు గడిచే కొలది యూదుల సమాజ మందిరంలో సభ్యుల సంఖ్య తగ్గుతుంది. ఎక్కడ చూచినా క్రైస్తవులే. అన్యజనులలో నుండి మారిన క్రైస్తవులు యూద మతమునుండి మారిన క్రైస్తవులే. పస్కా పండుగ ప్రాముఖ్యత తగ్గింది. యెరూషలేము దేవాలయానికి ప్రధాన యాజకునికి పంపవలసిన చందా పంపించుటకు సమాజ

మందిరానికి శక్తి చాలటం లేదు. యెరూషలేము నుండి ఈ విషయం విచారించటానికి కొందరు పెద్దలు కొరింథుకు వచ్చారు. సంగతి గ్రహించి ఒక నిర్ణయానికి వచ్చారు. ఉదయాన్నే అకులతో కలసి ఒక దేరా కొరకు తోళ్ళను పరుస్తుంటే యూదులు గుంపుగా వచ్చి పౌలును న్యాయ పీఠం ఎదుటికి రమ్మని పిలిచారు. పౌలు ఏమి మాట్లాడ కుండా వారిని వెంబడించాడు. తిమోతికి భయంగా ఉంది. అకులతో కలిసి నడుస్తున్నాడు. సొస్తెనేసు ఇంటికి వచ్చిన ప్పుడు యూదులలో ఒకడు సొస్తెనేసును పిలుచుకొని వచ్చాడు. అందరూ కలిసి న్యాయపీఠం యొద్ద బయట అరుగుల మీద కూర్చున్నారు. కొంచెంసేపటికి క్రిస్పు రావటం గమనించారు. ఉంగరాల జుట్టుతో గంభీరంగా నడుస్తూ వచ్చి పౌలు ప్రక్కనే కూర్చున్నాడు. రావటం ఆవేశంగా వచ్చినా కొంచెంసేపటకి శాంతపడినట్లు కనిపించాడు.

పౌలువైపు తిరిగి "గల్లియోను చాలా మృదువైన వాడు" అన్నాడు. పౌలు అతనివైపు చూచి ఇంకొంచెం చెప్పండి అన్నట్లు చూశాడు. క్రిస్పు సీలను చూస్తూ "జూనియస్ అన్నియెస్ నొవటస్ గల్లియోను క్రొత్తగా ఈ అఖైయమ్ అధిపతి. లూసియస్ అన్నియెస్ సెనేక పేరు మీరు విన్నారుగా అతని పెద్ద కొడుకు. అతని భార్య పేరు హెల్వియా. లిహకొర్టవాలో ఉన్నప్పుడు జన్మించాడు" అన్నాడు. పౌలు క్రిస్పు వైపు చూస్తూ "సెనేకాకి పుడితే గలియో పేరు ఎలా వచ్చింది?" అని అడిగాడు. "ఇతని తండ్రి స్నేహితుడు రెటోరిలో ఉండే జూనియస్ గల్లియోను పెంచుకున్నాడు. ఇప్పుడు రోములో ఉన్న గొప్ప తత్వవేత్త అన్నియెస్ సెనేకా ఇతని తమ్ముడే. రోమా చక్రవర్తుల వద్ద గొప్ప పలుకుబడి ఉంది" అని అంటుంటే అక్కడ వున్న సైనికులందరూ నిటారుగా నిలబడ్డారు. గల్లియోను వేదిక వద్దకు వచ్చి పాలరాతి నేలమీద నిలిపిన చక్కని ఆసనము మీద కూర్చుని సైగచేశాడు ప్రారంభించ మన్నట్లు. వేదిక ఎడమ ప్రక్కన ఉన్న యూదుల గుంపులో నుండి యెరూషలేము నుండి వచ్చిన యాజకులలో నుండి హుషాను ముందుకు వచ్చి వంగి నమస్కరించి కుడివైపున నిలబడి ఉన్న పౌలును చూపిస్తూ "ధర్మశాస్త్రానికి వ్యతిరేకంగా దేవుని ఆరాధించుటకు జనులను ప్రేరేపిస్తున్నాడు" అని చెప్పాడు. అక్కడ నిలుచున్న జనసమూహంలో గొప్ప కదలిక. అందరూ తలా ఒక మాట మాట్లాడటం ప్రారం భించారు. ఆ గొడవకు గల్లియోను లేచి నిలబడ్డాడు. అప్పుడు జనులు మళ్ళీ సర్దుకొని నిశ్శబ్దంగా ఉన్నారు. గల్లియోను పౌలువైపు చూశాడు. కొంచెంసేపు పౌలు ముఖంలోకి వెదకినట్లుగా చూసి తరువాత సహస్రా ధిపతిని చూచి, మరలా పౌలు వైపు తిరిగాడు. పౌలు ఒక్క అడుగు ముందుకు వేసి గల్లియోనుకు నమస్కరిం చాడు. అయినా అతనిలోని ఠీవి ప్రత్యక్షంగా కనబడు తుంది. పౌలు ఏదో మాట్లాడబోయాడు. అంతలోనే అంత మెత్తగా మృదువుగా కనిపించిన గల్లియోను గొంతు ఖంగున మ్రోగింది. అందులో అసహనం, విసుకు కనిపిస్తున్నాయి "యూదులారా! ఇది ఒక అన్యాయం కాని, చెడ్డనేరంగాని అయిన యెడల నేను మీ మాట వినుట న్యాయమే" అని హుషాను వైపు అతని అనుచరుల వైపు కొంచెం కోపంగా చూస్తూ "ఇది ఏదో ఒక ఉపదేశమును, పేళ్ళను, మీ ధర్మశాస్త్రమును గూర్చిన వాదమైతే మీరే దాని చూచు కొనుడి" అని సహస్రాధిపతివైపు తిరిగి "ఈలాంటి సంగతు లను గూర్చిన వాదమైతే" అని పౌలు వైపు చూచి "మీరే దానిని చూచుకొనుడి" అని మరలా సహస్రాధిపతి వైపు తిరిగి "ఈలాంటి సంగతులను గూర్చి విమర్శ చేయుటకు నాకు మనసు లేదు" అని సహస్రాధిపతికి సైగచేసి లోపలికి వెళ్ళిపోయాడు. **(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India** |
| | **Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# నూతన జీవనము

"మునుపు ఉండినదే ఇక ఉండబోవునది మునుపు జరిగినదే ఇక జరుగబోవునది సూర్యుని క్రింద నూతనమైనదేదియు లేదు ప్రసంగి 1:9" ఇది జ్ఞానియైన ప్రసంగి వ్రాసిన వాస్తవము. మరి పూర్వకాలము ఇప్పటి సైంటిఫిక్ థింగ్స్ లేవు కదా అని అనుమానం రావచ్చు. నిజమే కాని ఇప్పుడు వున్న నూతనమైన టెక్నాలజీ అంతా సృష్టి ఆరంభములో ఉన్న మూల ఎలిమెంట్స్‌ను అసెంబుల్ చేసి రూపొందించినవే కాని నూతన సృష్టికాదు.

అయితే పరిశుద్ధగ్రంథము, సత్యవేదమయిన బైబిల్‌లో మాత్రము నూతన సృష్టి గురించి వ్రాయబడినది. "ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి" (2 కొరింథీ. 5:17) పాతవి గతించెను ఇదిగో క్రొత్తవాయెను"

కనుక మొదట సృష్టిలో దేవుడు ఏ పదార్థములు చేసెనో ఆ ఎలిమెంట్స్ ఇప్పుడు కూడా వున్నవి కాని నూతన ఎలిమెంట్స్ ఏమిలేవు. ఉన్నవాటినే రెండు మూడు మిక్సు చేసి క్రొత్తదిగా వేరే ఆకారములో వేర్వేరు పనులకు ఉపయోగించుకుంటున్నాము కాని నూతన సృష్టి ఏమిలేదు

అయితే యేసుక్రీస్తు ఒక్కడే సృష్టికర్త " సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయనలేకుండా కలుగలేదు. యోహాను 1:2,3

మరియు మనకు ప్రభువు ఒక్కడే ఆయన యేసుక్రీస్తు ఆయనద్వారా సమస్తమును కలిగెను మనము ఆయనద్వారా కలిగినవారము 1కొరింథీ. 8:6 " సమస్తమును సృష్టించిన దేవునియందు అని ఎఫెసీ 3:9 లో పౌలుగారు వ్రాస్తున్నారు"

ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు దృశ్యమైనవిగాని అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను సర్వమును ఆయనయందు సృజింపబడెను" కొలస్సీ 1:16. ఆయనద్వారా ప్రపంచములను నిర్మించెను అని హెబ్రీ 1:2లో వ్రాయబడినది కనుక పైన ఇయ్యబడిన ఆధారములనుబట్టి చూచినట్లయితే సృష్టికర్త యేసే కనుక ఆయనే నూతనమయినది చేయగలవాడు. క్రొత్తసృష్టి చేయగల సమర్థుడు. కనుకనే పౌలు క్రీస్తున్నందున్న వాడు నూతనసృష్టి అని వ్రాసారు. అనగా క్రీస్తులోనికి రూపాంతర పొందుట నూతన సృష్టి. అనగా ఒక రూపములో నుంచి మరొక రూపములోనికి ప్రాచీన స్వభావములో నుండి నూతన స్వభావములోనికి మారిపోవటమే. "మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక అనగా లోకసంబధమయిన పాప ఆచారములను పాటించక ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి రోమా 12:2.

రూపాంతరమును గురించి ఇంకా వివరము చెప్పాలంటే సీతాకోకచిలుక మంచి నిదర్శనము గొంగలి పురుగు రూపాంతరము పొంది సీతాకోకచిలుకగా మారుతుంది. గొంగలి పురుగుగా ఉన్నప్పుడు జీవిత విధానము వేరు. అసహ్యంగా ఉంటుంది నేల మీద ప్రాకుతుంది, పంటను నాశనం చేస్తుంది సీతాకోకచిలుకగా మారినప్పుడు అందంగా ఉంటూ రంగు రంగుల రెక్కలలో ఎగురుతుంది, పంటలను ఫలవంతంగా చేస్తుంది అందరిని ఆకర్షిస్తుంది. నూతన జన్మలోఅనగా క్రీస్తులోనున్న వారు ఈక్రింది నియమములు కలవారై యున్నారు

"కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశల వలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తియందు నూతన పరచబడినవారై, నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను... ...వ్యర్థమైన మాటల వలన ఎవడును మిమ్మును మోసపరచనియ్యకుడి; ఇట్టి క్రియల వలన దేవుని ఉగ్రత అవిధేయులైన వారిమీదికి వచ్చును గనుక మీరు అట్టి వారితో పాలివారైయుండకుడి. మీరు పూర్వమందు చీకటియైయుంటిరి, ఇప్పుడైతే ప్రభువునందు వెలుగైయున్నారు. వెలుగు ఫలము సమస్త విధములైన మంచితనము, నీతి, సత్యమను వాటిలో కనబడుచున్నది. గనుక ప్రభువుకేది ప్రీతికరమైనదో దానిని పరీక్షించుచు, వెలుగు సంబంధులవలె నడుచుకొనుడి". (ఎఫెసీ 4:22 నుండి 5:1-10 చదవగలరు).

ఈ విధముగా జీవించుటే నూతన జీవనము క్రీస్తు యేసుచే మలచబడిన నూతన సృష్టి.



# శాశ్వత రక్షణ

రెవ.డా॥ కె.జోసఫ్

యోహాను 10:27-30 దయచేసి ఈ వచనాలు జాగ్రత్తగా చదవండి. ముఖ్యంగా 28వ వచనం. తానే మెస్సయ్య అని యేసు చెప్పిన మాటలను ఋజువు చేసిన ఆయన ఆశ్చర్య కార్యములను, నెరవేరిన లేఖన ప్రవచనాలను, యూదా మత నాయకులు తిరస్కరించారు. తానెవరో ఆయన స్పష్టంగా చెప్పాడు. అయితే వారు ఆయన మందలో చేరిన గొఱ్ఱెలు కారు, కనుక వారు నమ్మలేదు (24-25 వ). 27-30 వచనాలలో 'నేను నా గొఱ్ఱెలకు నిత్యజీవము ఇచ్చుచున్నాను' అని పలికాడు. 'ఇచ్చుచున్నాను' అనునది వర్తమానకాలము. రాబోవు కాలము కాదు. 28వ వచనంలో నేను వాటికి నిత్యజీవము ఇచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికిని నశింపవు, ఎవడును వాటిని నా చేతిలో నుండి అపహరింపడు అని నొక్కి వక్కాణించాడు. 'ఎన్నటికిని నశింపవు ఎవడును అపహరింపలేడు అన్న మాటలలోనే మన రక్షణ శాశ్వతముగా భద్రపరచబడి వున్నదని తేటతెల్లమైనది. యోహాను 5:24లో నా మాట విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచు వాడు నిత్యజీవము గలవాడు. వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడు అని యేసు చెప్పాడు. ఇక్కడ 'మరణము' అను పదమును గమనించాలి. ఇక్కడ చెప్పబడిన 'మరణము' ఆదిలో ఆదాముతో 'పండు తిను దినమున నీవు నిశ్చయముగా చత్తువు' అని దేవుడు పలికిన ఆ మరణము. ఆదాము ద్వారాను, ఆదాములో నుండి పుట్టిన మనకందరికి ప్రాప్తించిన 'ఆ మరణము' అని గ్రహించాలి (రోమా 5:12, 14:16, 1యోహా. 1:2). ఆది అంతము లేని దేవునివలే ఈ జీవమునకు ఆది అంతము లేదు. 'శాశ్వతము' 'నిత్యము' అను పదాలకు అర్థమేమంటే ఎల్లప్పుడు ఉండునది. ఇంకా చెప్పాలంటే నిత్యజీవము అంటే ఆ పేరులోనే నిత్యము వుండునది అని అర్థమవుతుంది. అంటే ఇకపోదు అని అర్థం. 'దాటి యున్నాము' అనే పదము వర్తమానమును పొందిన స్థితిని తెలియజేస్తుంది. జీవములోనికి దాటియున్నాము అనగా ఆ జీవములో ఎల్లప్పుడు వుంటామని అర్థము. ఉదాహరణకు పదవ తరగతి పాసైన పిల్లలు ఇంటర్‌లో ప్రవేశిస్తారు. లేక పదవ క్లాసును దాటిన స్థితిలో వుంటారు. ఇక ముందు ముందు వారు చదివినా చదవకపోయినా పది దాటిన స్థితిలోనే వుంటారు. అంతేగాని మళ్ళీ పదిలోనికి రారు. ఒకవేళ మరల వాళ్ళు అదే చదవాలనుకున్న వాళ్ళ స్థితిమాత్రం మారదు. అలాగే మరణములో నుంచి జీవములోనికి దాటిన వారు కూడా జీవస్థితిలో నుండి మరణ స్థితిలోనికి రారు. క్రీస్తుయేసునందు విశ్వసించి రక్షింపబడినవారు ఆదాములో నున్న ఆత్మ సంబంధమైన మరణ స్థితిలో నుండి క్రీస్తులో వున్న నిత్యజీవములోనికి ప్రవేశించి యున్నామన్న సత్యమును గ్రహిస్తే సంతోషముతో ఎగిరిగంతులు వేయగలరు. ఇంకా యేసు ఏమని చెప్తున్నాడంటే తన ఆధీనంలో ఉన్నవారిని ఎవరూ అపహరింపలేరు అనియు, తండ్రి అందరికంటే గొప్పవాడు. ఆయనే మనలను క్రీస్తులో ఉంచిన వాడు కనుక తండ్రి చేతిలో నుండి ఆయన ప్రజలను ఎవరూ అపహరింప లేరు. ప్రియ విశ్వాసులారా! దీనంతటిని బట్టి ఆలోచిస్తే మనము ఎంతో గొప్ప రక్షణలో భద్రపరచబడి వున్నాము. సాతానుడుగాని, మానవుడుగాని, ఏ శక్తియు మనలను దొంగిలింపలేదు. కనుక సంతోషించుడి, ఉత్సాహంతో గంతులు వేయుడి. హల్లెలూయ!

రోమా 8:28-39 నిజమైన విశ్వాసులందరూ దేవుని నిత్య సంకల్పమును నెరవేర్చుటకు పిలువబడ్డారు (28వ). ఎఫెసీ. 1:9-11 మనము అనాదికాలము నుండి అనగా యుగముల నిర్మాణమునకు ముందే పిలువబడితిమి. పిలిచిన వాడు నిత్యుడగు దేవుడు. ఆయన వలనను, ఆయన ద్వారాను, ఆయన కొరకును సమస్తము కలిగి వున్నవి (రోమా 11:36). ఆ కుమారుని సహవాసంలోనికి తండ్రి ద్వారా పిలువబడ్డాము (1కొరింథీ. 1:9). దీని వలన మనకు ఏమి తెలియబడు తుందంటే

1. సమస్తమైన వాటికి ఉనికి దేవుడే.
2. ఆయన తన ఆలోచన చొప్పున సమస్తమును తన శాశ్వత ప్రణాళిక లోనికి వచ్చేటట్లు చేస్తాడు.
3. చివరికి సమస్తమును ఆయన మహిమార్థంగా పూర్తి చేయబడి నిత్యమైన మహిమలో ఆయనకు ఆనందాన్ని కలుగజేస్తాయి. కాబట్టి ఆయన సంకల్పము నెరవేరకుండా ఆపగల శక్తి ఎవరికీ లేదని మనకు గట్టిగా అర్థమవుతుంది. ఆయన సంకల్పం చొప్పున పిలువబడిన విశ్వాసులకు మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవి (రోమా 8:28). జగత్ పునాది వేయబడక మునుపే దేవుడు మనలను ఎరిగి వున్నాడు. దేవుని యొక్క భవిష్య జ్ఞానములో ప్రభువైన యేసు కార్చిన రక్తమువల్లనూ, ఆత్మ శుద్ధీకరణ వల్లనూ దేవుడు మనలను ఏర్పాటు చేసుకొనియున్నాడు. దేవుడు ముందుగా ఎరిగిన నిజమైన విశ్వాసులను క్రీస్తు స్వరూపంలోనికి ముందు గానే నిర్ధారణ చేశాడు (ఎఫెసీ. 1:5). ఇది సంపూర్ణ కుమారత్వము.

దేవుని సంకల్పము చొప్పున ఆదిలోనే ఎరిగి కుమారుని సారూప్యమునకు నిర్ధారణ చేయబడి ఎన్నుకొనబడిన వారు ఎన్నటికైనా తప్పిపోగలరా? అలా చెప్పినట్లయితే మహా దేవుని యొక్క శక్తిని ఆయన సంకల్పమును తిరస్కరిస్తున్నారన్న మాట. ఇంకొక విధంగా చెప్తే ఆయనను అవమానపరుస్తున్నారన్న మాట. రోమా 8:29,30లో మనము అయిదు సంగతులు గమనిస్తాము.

1. ముందుగానే ఎరుగుట
2. ముందుగానే నిర్ణయించబడుట
3. పిలువబడుట
4. నీతిమంతులుగా తీర్చబడుట
5. మహిమపరచబడుట

ఈ అయిదు మాటలు మూలభాషలో క్రియా పదాలు. వీటికి మూలభాషలో 'కాల నిర్ణయము కాని క్రియా పదాలు' అని పిలుస్తారు. అంటే దేవుని నిత్య సంకల్పము చొప్పున ఆయన బిడ్డలమైన మనలను సంపూర్ణులుగా ఆయన సృష్టించాడని ఈ అయిదు క్రియా పదాలు వివరిస్తున్నాయి. వీటికి కాల పరిమితి లేదు గదా అని మీరనవచ్చు. అయితే సర్వశక్తిమంతుడై అన్ని కాలములను ఎరిగిన మన దేవునికి సంబంధించినంత వరకు పైన చెప్పబడిన అయిదు ముందు గానే ఎరిగి, ముందుగానే నిర్ణయించబడి, పిలువబడి, నీతిమం తులుగా తీర్చబడి, మహిమపరచబడి అనే అయిదు క్రియలను నెరవేర్చి పూర్తి చేశాడు.

దేవుడు ప్రేమతో మనలను ఎవరిలో వుంచాడో ఆ క్రీస్తులోనే సమస్తమును జరుగుతుంది (1కొరింథీ. 1:30,31). నిజ విశ్వాసులమైన మనము ముందుగానే ఎరిగి పిలువబడి, నీతిమంతులుగా తీర్చబడి, ముందుగానే నిర్ణయించబడి క్రీస్తు స్వరూపం పొందుటకు శాశ్వతముగా మహిమపరచబడిన వారము. దేవుడు సంకల్పించి పూర్తి చేసిన ఈ స్థితిలోనికి ఇప్పుడు జీవించుచున్న మనము ఎదుగుచూ రూపాంతరము పొందే కార్యక్రమంలో వున్నాము. దేవుడు ఓడిపోవుట అసంభవము కనుక నిజముగా రక్షింపబడిన వ్యక్తి తప్పిపోయి అగ్నిగుండములో పడి నశించిపోవుట అసంభవము. అలా చెప్పని వారందరూ దేవుని మాటలను, కార్యములను ఎగతాళి చేయుచున్నారన్న మాట, దేవుని అవమానపరచుచున్నారన్న మాట.

కనుక ప్రియులారా! ఆ ధన్యత కొరకు ఆత్మీయమైన జ్ఞానము, ప్రత్యక్షతల కొరకు ప్రభువునందు ధ్యానించండి. దేవుడు మన పక్షమున వుండగా మనకు విరోధి ఎవరు? మన శత్రువులే ఆయన శత్రువులు. అంటే మనలను ఎవరూ జయించలేరు. ఒకవేళ దీని మీద ఎవరైనా వాదనకు దిగితే ఓడిపోయి వెనుకకు తిరగాల్సిందే. **(ఇంకావుంది)**

స్త్రీల విభాగము

# హాగరు



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

అబ్రాము కనాను దేశములో పదియేండ్లు కాపురమున్న తరువాత అబ్రాము భార్యయైన శారాయి తన దాసియైన హాగరు అను ఐగుప్తీయురాలిని తీసికొని తన పెనిమిటియైన అబ్రాము నకు భార్యగా ఉండునట్లు అతనికిచ్చెను. బైబిలు గ్రంథములో ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు మనకు తెలియపరచబడిన స్త్రీలలో, స్త్రీకి జన్మించిన స్త్రీలలో దేవుడు మాట్లాడిన మొదటి స్త్రీ హాగరు. ఈమె అబ్రాము వంశీయురాలు కాదు. చిన్నతనము నుండి దేవుడైన యెహోవాను ఎరిగినది కాదు. అబ్రాము వెండి బంగారము కలిగి బహు ధనవంతుడైయుండెను. అతని ఇంట పుట్టి అలవరచబడిన మూడు వందల పదునెనమండుగురు యోధులు కలిగి యుండిరి. ఆ దేశవాసుల మధ్య మహారాజైయుండెను. ఆయన సంస్థానములో ఆయనపై ఆధారపడి జీవించేవారు దాదాపు వెయ్యి కుటుంబములు. వీరిలో ఎందరో యౌవన స్త్రీలు కన్యలు ఉన్నారు. అప్పటికి 76 సంవత్సరాల వయసున్న శారాయి తను ఇక పిల్లలను కనగలిగిన స్త్రీ తత్వమును కోల్పోయినదని గ్రహించి తన దాసి అయిన ఐగుప్తీయురాలిని తన పెనిమిటికి భార్యగా ఇచ్చినది. ఈ సంఘటన జరుగక మునుపు యెహోవా వాక్యము అబ్రాహామునకు దర్శనమందు వచ్చి ...నీ గర్భవాసమున పుట్టబోవుచున్న వాడు నీకు వారసుడగునని చెప్పెను. శారాయి గర్భవాసమున అని అనలేదు. దేవుని దృష్టిలో శారాయి గొప్పతనము లేదు. హాగరు తక్కువ తనము లేదు. అయితే హాగరును నేటి ఒక గొప్ప జనాంగమునకు జనకురాలిగా ఎన్నుకొనుటకు ఆమె గొప్పతనము ఏమిటి? ఆమె అబ్రాము భార్య అయిన తర్వాత అబ్రాము దేవునియందు ఆమె విశ్వాసమే. తన యజమానురాలి ప్రేమకు పాత్రురాలై ఆమె పెనిమిటిని పంచుకొనినది.

శారాయి హాగరును శ్రమపెట్టినందున ఆమె యొద్ద నుండి పారిపోయినది. కాని శారాయితో తగవులాడలేదు. యెహోవా దూత అరణ్యములో నీటిబుగ్గ యొద్ద ఆమెను కనుగొని, నీ యజమానురాలి యొద్దకు తిరిగివెళ్ళి ఆమె చేతిక్రింద అణగియుండుము అని చెప్పిన మాటకు ఆమె అహం ఆమెకు అడ్డురాలేదు. దేవుని మాట ఎంత కఠినముగా కనిపించినా లోబడుటకు ఎంతటి విశ్వాస జీవితము కలిగియుండాలి? దేవునికి 'చూచుచున్న దేవుడవు నీవే' అను పేరు తనతో మాటలాడిన యెహోవాకు పెట్టెను. దేవునికి పేరు పెట్టిన మొదటి మానవురాలు ఈమె. ఎంత గొప్ప ధన్యత. వాగ్దాన పుత్రుడైన ఇస్సాకు వివాహము కాకమునుపు ఈ నీటిబుగ్గ యొద్దనే నివశించి ఇక్కడనే ఆయన దేవుని ధ్యానించేవాడు. ఇక్కడనే రిబ్కాను ఆయన స్వీకరించాడు.

శారా కనాను దేశమందలి హెబ్రోనను కిర్యతర్బాలో మృతి పొందినప్పుడు అబ్రాహాము ఆమె దగ్గర లేదు. శారా మరణ వార్త విని ఆమెను గూర్చి అంగలార్చుటకును ఆమెను గూర్చి యేడ్చుటకును వచ్చెను. శారా నీతో చెప్పు ప్రతి విషయములో ఆమె మాట వినుము అని చెప్పిన దానినిబట్టి అబ్రాహాము ఇష్మాయేలును, హాగరును శారా యొద్ద నుండి పంపివేసెను. అయితే ఆమెను వదలి వేయలేదు. హాగరు అబ్రాహాము భార్య. ఆమె విశ్వాసి. ఆమె రెండవ ప్రయాణ ములో దేవుని దూత ఆకాశము నుండి హాగరును పిలిచినది. ఆ చిన్నవాడు ఉన్నచోట దేవుడు వాని స్వరము వినియు న్నాడు. తర్వాత దేవుడు ఆమె కన్నులు తెరచినందున ఆమె నీళ్ళ ఊట చూచినది. దేవుడు ఆ చిన్నవానికి తోడైయుండెను. నేడు మన పిల్లలకు దేవుడు తోడైయుండవలెనని మనము కోరుకుంటాము, ప్రార్థిస్తాము. హాగరు యొక్క మనుమలు 12 మంది రాజులు. యెహోవాయందు భయభక్తులు కలిగి యుండుట బహు ధైర్యము పుట్టించును. అట్టివారి పిల్లలకు ఆశ్రయస్థానము కలదు.



బ్రదర్ కె.సామ్రాట్

# మదర్ తెరీసా

'నేను దప్పిగొనియున్నాను' అని యేసుప్రభువు సిలువపై పలికిన ఐదవ మాట మదర్ తెరీసాకు ఎంతో ఇష్టమైన మాట. సిలువ మీద మరణించే సమయంలో యేసుప్రభువు ఏడు మాటలు పలికారు. గుడ్‌ఫ్రైడేనాడు ప్రపంచంలో వున్న క్రైస్తవ సంఘాలన్నీ ఈ ఏడుమాటల మీద ధ్యానం చేస్తూ, ఆ సిలువ వెలుగులో తమ జీవితాలను పరీక్షించుకుంటాయి. ఆనాడు క్రైస్తవులంతా దేవాలయాలకు వెళ్ళి ఆ మాటలలో నిగూఢమైన పరమార్ధాన్ని పరిగ్రహించి దాన్ని తమ జీవితాలకు సమన్వయం చేసుకోవాలని ధ్యానం చేస్తారు. పాపములో జీవించుచున్న జనులను, ప్రయాసలో జీవించుచున్న వారిని పాపము యొక్క శక్తి నుండి విడిపించాలని పాపికి బదులుగా సిలువలో నరకయాతన పడుచు పాపకూపములో పడియున్న వారిని విమోచించుటకు దాహము గొనెను. నశించుపోవుచున్న ఆత్మలపట్ల ప్రభువుకున్న వేదన ఈ మాటల్లో వున్నట్లు మదర్ తెరీసా గుర్తించారు. కల్వరి సిలువపై మానవాళి యెడల దేవుని ప్రేమ ఆచరణలో ప్రదర్శించబడినది. యేసుప్రభువు ఆ సిలువపై వ్రేలాడుతూ పడిన శ్రమ, తలపై ముళ్ళకిరీటం, చేతులు కాళ్లు మేకులతో కొట్టిన వైనం ఆయన శరీరమంతా రక్తమయమై గుర్తుపట్టలేనంతగా ఆయన ముఖము, ఇదంతా మన రక్షణ కొరకు ఆయన పొందిన సిలువ త్యాగము. మన జీవితంలో ఆ దేవుని ప్రేమను లోకానికి ఆచరణలో చూపగలుగుతున్నామా? మీరు మిమ్మును ప్రేమించు వారినే ప్రేమించిన యెడల మీకేమి ఫలము కలుగును? (మత్తయి 5:46). ప్రతి వ్యక్తి యెడల దేవునికి ఒక నిర్దిష్ట ప్రణాళిక వుంది. ప్రతి మనిషి దేవుడిని అన్వేషిస్తున్న ప్రత్యేక సృష్టి. మనవలె ప్రతి ఒక్కరు ఈ భూమిపై సంచరించేటువంటి కొద్దికాల యాత్రికులము అనుకోవాలి. ధనవంతులైనా, పేదవారైనా, నల్లవారైనా, తెల్లవారైనా, వృద్ధులైనా, యువకులైనా, పురుషులైనా, స్త్రీలైనా ఎవరైనా సరే మన ప్రేమ ప్రతి ఒక్కరిపై వుండాలి. అది "అగాపే ప్రేమ". మనము ఏ విధంగానైతే దేవుని ప్రేమను పొందుచున్నామో అదేవిధంగా మనం దేవుని ప్రేమను ఇతరులకు విస్తరింపజేసే వారిగా వుండాలని దేవుడు కోరుచున్నాడు. మన పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మనమును పరిపూర్ణులుగా వుంటూ మన ప్రేమను అందరికీ పంచేటట్లు జీవించాలి. యేసుప్రభువు ప్రేమను ఆచరణలో చూపడమే మదర్ తెరీసా జీవిత ధ్యేయం.

పేదరికంలో మగ్గుతున్న పిల్లలతో గడుపుట మదర్ తెరీసాకు అవధులు లేని ఆనందాన్నిచ్చాయి. ఆ పిల్లల్లో జాలి, దయ వుండుట మదర్ గ్రహించింది. ఒకరోజు ఒక అన్నా, చెల్లి నిన్న ఉదయం నుండి తినకుండా వున్నారని ఒక చిన్న పాప మదర్ తెరీసా చెవిన వేసింది. ఆ పిల్లలిద్దరూ మదర్ తెరీసాకు చెప్పుటకు సిగ్గుపడుతున్నారు. వెంటనే స్కూలు ఆపేసి మదర్ తెరీసా వారికి భోజన ఏర్పాట్లు చేయుటకు పరుగెత్తింది. అది చూచి పిల్లలంతా ఆశ్చర్యపోయారు. పిల్లలే కాదు అక్కడున్న ప్రతి ఒక్కరూ ఆమె చేస్తున్న పనులు చూచి ఆశ్చర్యపోతున్నారు. తన బడికి వచ్చే పిల్లలందరికీ మదర్ తెరీసా మధ్యాహ్నం పూట పిల్లవానికో గ్లాసుడుపాలు ఇప్పించే ఏర్పాటు చేసింది. భారతదేశంలోని ప్రజానీకంతో మదర్ తెరీసాకు అవినాభావ సంబంధం ఏర్పడింది. నిరుపేదల నిట్టూర్పులు ఆమెలో అనురాగాన్ని పెంచాయి. పసిపాపల ఆకలి బాధలు ఆమెలో ఆత్మీయతను పెంచాయి. కుష్టురోగులు అనుభవించే నికృష్టమైన జీవితాలు ఆమెలో కనికరాన్ని పెంచాయి. దిక్కూ

మొక్కు లేకుండా చనిపోయే అభాగ్యుల స్థితిగతులు ఆమెలో దయను పెంచాయి. అందుకు మదర్ తెరీసా 1950లో భారత దేశ పౌరసత్వాన్ని పొంది, భారతీయురాలిగా మారింది. పేద ప్రజల ఓదార్పుకు, వారి సేవలకు తన జీవితాన్ని అంకితం చేసుకుంది. దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించింది. తనను ఎన్నుకొని తన ద్వారా ప్రభువు పనిని చేయుటకు దేవుని చిత్తమైనందుకు ఎంతో సంతోషించింది. మోలేజిల్‌లో నాటిన విత్తనం ప్రపంచమంతా వ్యాపిస్తుందని మదర్ ఊహించి వుండదు.

1949 జనవరి 4న ముగ్గురు టీచర్స్ మదర్ తెరీసాకు సహాయముగా స్కూలులో బోధించుటకు వచ్చారు. 14వ తేదీన బయట వున్న స్కూలును ఒక రూములోనికి మార్చారు. వర్షం బాధ తప్పింది. ఆ ప్రాంతాల్లో వున్న ప్రజలు మదర్ చేస్తున్న మంచి పనులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. పిల్లల సంఖ్య అయస్కాంతానికి అంటుకున్నట్లు పెరుగుతూ వుంది. అదే సమయంలో సిస్టర్ రొజారియో డిస్పెన్సరీ మొదలు పెడదామని సలహా ఇచ్చింది. దానికి రూము కావాలి కదా అన్నప్పుడు. స్కూలు గదిని స్కూలు సమయం తరువాత డిస్పెన్సరీగా వాడుకొన వచ్చని సలహా ఇచ్చింది. వెంటనే పేదలకు డిస్పెన్సరీ మొదలైంది. బారులు తీరిన జనం వైద్యం కొరకు వస్తున్నారు. రోగులలో ఎవరైనా క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారా అని మదర్ తెరీసా పరీక్షించేవారు. మందులు బిక్షమెత్తుకొని తెచ్చి, ఉచితంగా ఇచ్చేవారు. తలనొప్పి, కడుపునొప్పి, జ్వరం, డయేరియా మొదలగు లేబుల్స్‌తో మందుల్ని చిన్న చిన్న పొట్లాలు కట్టి ఇచ్చేవారు. మదర్ తెరీసా తనకంటూ ఒక రూము దొరికితే దానిలో ఉంటూ తన సేవ కొనసాగించాలని రూము కొరకు ప్రయత్నిస్తుందేది. ఒక రోజంతా తిరిగి తిరిగి పేదరికంలోని బాధను అనుభవించి ఒక జర్నల్‌లో ఈ విధంగా వ్రాసింది 'కొందరు నేను చేస్తున్న పనికి ఏమి ఉపయోగముందని అనుకుంటున్నారు. చాలా మంది నన్ను స్లమ్ సిస్టర్ అని పిలుస్తున్నారు. నా దగ్గర డబ్బు లేకపోయినా, ప్రేమ, అంకిత భావం ఉన్నాయి కనుక వీటినే నిరుపేదలకు పంచుట ద్వారా ఆ దేవునికి మహిమ వస్తుందని సంతోషిస్తాను' అని వ్రాసింది. ఫిబ్రవరి 1949లో ఇంకో జర్నల్‌లో 'దేవుని చిత్తానుసారము పేదరికంతో కూడిన సిలువతో కప్పబడిన సేవను చేయడానికి నా యిష్టపూర్తితో వచ్చాను. కానీ ఈ రోజు క్రొత్తపాఠాన్ని నేర్చుకున్నాను. పేదవారి పేదరికం ఎంత కఠినంగా ఉంటుందో తెలుసుకున్నాను. నా కొరకు ఒక ఇల్లు అద్దెకు కావాలని ఊరంతా తిరిగి వెదకి నడిచి నడిచి నా కాళ్ళు చేతులూ నొప్పులు పుట్టేలా తిరిగాను. పేదవారు కూడా వారికి కావలసిన ఇల్లు, కూడు సహాయం కొరకు వారి శరీరం, మనసు ఎంత బాధకు, ఎంత క్షోభకు గురయ్యేవో తెలుసుకున్నాను. అప్పుడు నా మదిలో లోరిటో స్కూల్లోని రాజభవనాలు, వసతులు గుర్తుకు వచ్చాయి. ఒక్కమాట చెప్తే సర్వభోగాలు మళ్ళీ నా వద్దకు వస్తాయి. అపవాది మనసులో దూరుతున్నాడు. నాదేవా, నా అంతట నేను నీపై వున్న ప్రేమతో తీసుకున్న నిర్ణయం. నీ పరిశుద్ధ చిత్తమేమైవున్నదో, అదే నేను కోరుకునేది. ఇంతకంటే ఎక్కువ కష్టాలు వచ్చినా, ఒక్క కన్నీటి బొట్టు రాలకుండా నీ చిత్తాన్ని నెరవేర్చడానికి ఒప్పుకుంటున్నాను. నా దేవా! నీవే నా బలము, నాకు ధైర్యమిచ్చే నీ చిత్తము నెరవేర్చుటకు సహాయము దయచేయుము' అని వ్రాసింది. జర్నల్లో ప్రచురమైన తర్వాత ఫాదర్ వాన్‌ఎగ్జిమె చదివి మదర్ తెరీసాతో క్రీక్‌లేన్‌లో 14 నంబర్‌లో పాతభవనంలో ఒక గదిని నీ కొరకు చూశా నన్నాడు. మదర్ నా వద్ద అంత డబ్బు లేదు గదా అన్నారు. అది నీకు ఉచితంగా మైఖేల్ గోమ్స్‌గారు ఇవ్వడానికి ఒప్పుకున్నారని చెప్పారు. మైఖేల్‌గోమ్స్ ఉదార స్వభావుడు. అతని దగ్గరకు ఒకసారి ఫాదర్ వాన్ ఎగ్జిమ్ వెళ్ళి మదర్ తెరీసా సంగతి చెప్పి ఏదైనా ఒక చిన్న గదిని ఇప్పించమని అర్థించారు. అతను తటపాయిస్తుంటే తన ఎనిమిదేళ్ళ కూతురు మాబెల్ తడుముకోకుండా జవాబిచ్చింది. మన మేడ గది ఖాళీగా వుంది, మదర్ దానిలోకి రావచ్చు అంది. ఎంత ఆశ్చర్యం. 'తండ్రీ, ఆకాశమునకు భూమికిని ప్రభువా నీవు జ్ఞానులకును, వివేకులకును ఈ సంగతులను మరుగుచేసి పసిబాలురకు బయలుపరచినావని నిన్ను స్తుతించుచున్నాను' (లూకా 10:21). ప్రభువు చెప్పిన మాటల్లో నిస్సందేహముగా నిజమున్నది గదా. ఒక అందమైన, ఆనందమయమైన ఇంటిలో ఉచిత నివాసము ఏర్పాటయింది.

**(సశేషం)**

# సువార్తికురాలు

నా పేరు పద్మ. నాతండ్రి పేరు బాగయ్య, తల్లి బాగమ్మ. మెదక్ జిల్లా జోగిపేట వద్ద నాగులపల్లె అనే చిన్న కుగ్రామము. మా గ్రామములో బడి లేదు. చర్చిలేదు. ఒకే ఒక క్రైస్తవ కుటుంబము ఉండేది. యేసు అనే పేరు కూడ అక్కడ వినబడలేదు. మేము నలుగురు సంతానము. ఇద్దరు ఆడపిల్లలలో ఇంటికి పెద్దబిడ్డను. సరియైన వృత్తిలేక మా తండ్రి కుటుంబమును పోషించలేకపోయినందున మేము కటిక దారిద్రము అనుభవించాము. చదువు అసలే లేదు. హైదరాబాదులో మా మేనమామ ఉన్నాడు. ఎప్పుడైనా వారి ఇంటికి వెళ్తే కూరఅన్నం తినేవాళ్ళము. మిగిలిన రోజులన్నీ పచ్చళ్లే. మా మామ మాకు అన్నం పెట్టగలడే కాని మా భవిష్యత్తు దిద్దలేడు కదా. ఎవరూ చూసేవాళ్లు లేరు. మా అమ్మ నలుగురు పిల్లలను తీసికొని హైదరాబాదు శివార్లలో చిన్న ఇంటిలో కాపురము పెట్టి ఆమె కూలికి వెళ్ళేది. అప్పుడు నా వయస్సు 7 సంవత్సరములు. పది సంవత్సరాలు వచ్చిన తర్వాత నేను కూడ మా అమ్మతో వెళ్ళేదానను.

నాకు పదమూడు సం॥ వయస్సులో మా యింటి ప్రక్కన ఒక క్రైస్తవ కుటుంబములోని ఆంటీ నువ్వు ఆఫీసులో పని చేస్తావా? అని అడిగింది. నాకు చదువు లేదు కదా అన్నాను. నువ్వు చదువుకొనిన అమ్మాయి లాగానే కనిపిస్తావు. ఫోను దగ్గర కూర్చునే పని ఉంది. ప్రక్కన నేనుంటానుగా అన్నది. నేను ఆ ఉద్యోగములో చేరాను. ఫోనులో – ఆ ఆంటీ చెప్పిన మాటలు తప్పితే ఇంక ఏమి వేరే మాటలు చెప్పనవసరము లేనందున ఉద్యోగం బాగానే ఉండినది. ఫోనులో మాట్లాడటం నేర్చుకొన్నాను. ఎవరైనా మనుషులు వస్తే మాట్లాడలేకపోయాను. మగవారిని చూస్తే చాలు భయం వేసేది. 6 నెలలు గడిచిన తర్వాత కొంచెం స్థిమిత పడ్డాను. 'అరోరా పౌల్ట్రీ ప్రొడక్ట్సు' అనే కంపెనీ యజమాని డానియెల్ పిళ్లైగారు నేను పనిచేసే చోటకు వచ్చేవారు. ఆయన నాతో మంచిగా మాట్లాడేవారు. స్నేహ పూరితముగా ఉండేవారు. ఆయన లక్షలలో వ్యాపారం చేస్తున్నప్పటికి చాలా మర్యాదగాను ఆదరణగాను పలకరించేవారు. ఎవ్వరైనా బీద అమ్మాయిని ఎక్కువ చదువుకోని అమ్మాయిని వివాహం చేసికోవాలనే తలంపుతో ఉన్నట్లుగా ఆయన నాకు చెప్పారు. ఈ కొద్ది నెలల పరిచయములోనే నన్ను వివాహమాడాలన్న తలంపుతో ఉండి నా ఇంటి విషయాలు, పరిస్థితి, మేలు అన్ని తెలుసుకొని నన్ను వివాహం చేసికొన్నారు. ఆయన క్రైస్తవుడే కాని క్రీస్తు ప్రభువుతో సహవాసము లేనివాడు. గర్భవతినయ్యాను. కాని మూడవ నెలలో అబార్షన్ అయింది. తర్వాత ఎంత కాలానికి గర్భవతిని కాలేదు. నాకు ఎంతో విచారము కలిగేది. నా భర్త తన గదిలో మోకరించి ప్రార్థన చేసికొనేవాడు. నేను మాత్రం అనేక విగ్రహములకు సంతానము కొరకు పూజలు చేసాను. ఎన్నో నోములు చేసాను. చాలా కాలం నుండి నా కొక క్రైస్తవ స్నేహితురాలు ఉన్నది. మేమిద్దరము లోకసంబంధముగానే జీవించేవారము. ఒకసారి వారి స్వస్థలము ఒంగోలు వచ్చాము. వారి బంధువులు భోజనానికి ఆహ్వానించారు. ప్రార్థన చేస్తున్నప్పుడు నేను కండ్లు తెరిచే ఉండేదానను. ప్రార్థన అయిపోయి ఆమెన్ అనేటప్పుడు కండ్లు గట్టిగా చాలాసేపు మూసి ఉంచేదానను. నేనెక్కువ భక్తి గల దానిని అనుకొనేవారు. పెద్ద బొట్టు పెట్టుకొనేదానను. ఆ బొట్టు వెనుక నా హృదయం ఎంతో చీకట్లో ఉండినది. నా ఫ్రెండు నాన్న నా ఫోటో తీసికొని నీకొరకు ప్రార్థిస్తాను అన్నాడు. ప్రార్థన అంటే ఏమిటో ఎలా చేయాలో ఎవరకి చేయాలో నాకు తెలియదు నా కొరకు ఎందుకు ప్రార్థన చేస్తారు. ఏమని ప్రార్థన చేస్తారో అని అనుకొన్నాను. రక్షణ అంటే నాకు తెలియదు. బిడ్డల కొరకైన నా కోరిక అలానే ఉంది. ఒక రోజు మేమున్న అపార్టు మెంటుకు 'విఠల్' అనే సువార్త సేవకుడు వచ్చాడు. నాకు యేసు ప్రభువును గురించిన సువార్త చెప్పాడు. ఆ విధముగా 3 సంవత్సరములు అప్పుడ

ప్పుడు వచ్చి వాక్యము చెప్పి ప్రార్ధించి వెళుతుండేవాడు. అయినా నేను విగ్రహారాధనలోనే ఉన్నాను. నా పెనిమిటి తన గదిలో ప్రార్ధన చేసుకొనేవాడు. ఒక రోజు 'విఠల్' పాస్టరు రక్షణ విషయమై వాక్యము చెప్పి వెళ్ళిపోయిన తరువాత నా హృదయంలో యేసు ప్రభువును గురించి ఆయన శిలువను గూర్చి ఆయన ఇచ్చే రక్షణ గురించి కదలిక మొదలయింది. నా పెనిమిటి ప్రార్ధించే గదిలోనికి వెళ్ళి ఆయన మోకరించినట్లుగా మోకరించి తండ్రి కుమార పరిశుద్ధాత్మ అని మనుసులో అనుకొన్నాను. ఇంకా ఏమి ప్రార్ధన చేసేనో నాకు తెలియదు. ఆ రోజు నుండి రోజు యేసు ప్రభువుకు మోకరించి ప్రార్ధించాను.

45 రోజుల తర్వాత హాస్పటల్‌కి వెళ్తే నేను గర్భవతినని చెప్పారు. నాకు తెలియని ప్రార్ధన నేను చేస్తే నా ప్రార్ధన విని నన్ను కరుణించిన యేసు మీద నాకు భక్తి కలిగింది. నాకు చదువు లేదు. కాని నేను వినినది. ఇతరులకు చెప్పగల శక్తి నాకు ప్రభువు ఇచ్చాడు. అందువలన అందరికి నా సాక్ష్యము చెప్పటము ఆరంభించాను. నా గదిలోని విగ్రహాలన్నీ పడవేశాను. దేవునిలో ఎదగటం ప్రారం భించాను. నా భర్త క్రైస్తవుడయినా ఏరోజు యేసును గురించి నాకు చెప్పలేదు. ప్రభువే నాకు ప్రార్ధన చేయడం నేర్పించాడు. అ..ఆ...లు కూడా రాని నాకు బైబిలు చదవ టం నేర్పించాడు. చివరికి వంట చెయ్యడం కూడ నేర్పిం చాడు. నాకు ఇద్దరు కుమార్తెలు పుట్టిన తర్వాత ఎన్నో శోధనలు వచ్చాయి. అన్నిటిలో ప్రభువు నన్ను ఆదుకొన్నాడు. నా భర్త సి.యస్.ఐ. చర్చీ సంబంధి అయినందున చిలకరింపు బాప్తీస్మము తీసికొన్నాడు. 2000 సంవత్సరంలో మీటింగులకు కుటుంబముతో వెళ్తుండేవారము. 2001 డిశెంబరు 4న ఇద్దరం కలిసి బాప్తీస్మము తీసుకోవాలని అనుకొన్నాను.

మేము హిమయత్ నగర్‌లో కాపురమున్నాను. సాయంకాలం 4గంటలకు నాకు ఫోన్ వచ్చింది. మా ఆయన మారుతి కారు లకిడీకాపూల్‌లోని అశోకా హోటల్ వద్ద యాక్సిడెంట్ అయింది. కారు గుల్ల అయింది అని చెప్పారు. నేను వెంటనే లేచి గదిలోనికి వెళ్లి మోకాళ్ళ మీద ఒరిగాను. ప్రభువా నా పెనిమిటికి ఏ అపాయము లేకుండా చేయి – ఇక మేమిద్దరము నీకు సాక్షులముగా నీ సేవ చేస్తామన్నాను. – పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి హాస్పటిల్‌కి వెళ్లాను. నా భర్త వస్త్రములన్నీ రక్తంతో తడిచి ఉన్నాయి. కాని మోకాళ్ల మీద 3కుట్లు పడే దెబ్బమాత్రం తగిలింది. ఎటువంటి అపాయం లేకుండా ప్రభువే కాపాడాడు. డిశంబర్ 12 నాటికి మేమంతా మా చిన్న పాప పుట్టుక దిన వేడుక సంతోషముగా కన్నీళ్ళతో ప్రభువుకు కృతజ్ఞతా స్తుతులతో జరుపుకున్నాము. డిశెంబర్ 30న నారాయణ గూడ బాప్టిస్టు చర్చిలో మేము బాప్తీస్మం తీసుకొన్నాము. నా ఇంటిలో ప్రభువు చేసిన అద్భుత కార్యములు ఎన్నో – ఎన్నో ఉన్నవి. పూర్వం సంవత్సరమెల్లా బిజినెస్‌లో మునిగి పోయి వుండే నా పెనిమిటి ఇప్పుడు వ్యాపారం ప్రభువు చేతిలో పెట్టి మాకు ఎక్కడ నుంచైనా సరే సువార్త సేవకై ఆహ్వానము రాగానే మా సొంత ఖర్చులతో వెళ్ళి వాక్యము ప్రకటించి వస్తున్నాము. వ్యాపారం కాపాడేవాడు ప్రభువే – అది లక్షలతో చేసే వ్యాపారమైనా భయపడనవసరం లేదని అభిప్రాయం – ప్రభువు కొరకు మనము ఏమిస్తమో అది నూరంతలుగా మన ఒడిలో అణచి కుదిలించి దిగజారు నట్లుగా ప్రభువు మనకు అనుగ్రహిస్తాడు. డబ్బుతో కొనలేని సంతోష సమాధానములు యేసు సేవలో మేము పొందియున్నాము.

ప్రభువు నామమునకు స్తోత్రములు, ఆమెన్

## -: గమనిక :-

**మీరు ఒక గొప్ప సాక్ష్యము కలిగి ఉండవచ్చు. మీ సాక్ష్యము ద్వారా కొంతమంది మారవచ్చును లేదా విశ్వాసములో బలపడవచ్చు. అటువంటి గొప్ప సాక్ష్యములు మాకు పంపించండి. మేము వాటిని ప్రచురిస్తాము.**

# దేవుడు - సిరి

కొలస్సీ సంఘమునకు పౌలు వ్రాసిన ఉత్తరం 3:5 చివరిలో, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి అని చెప్తూ... ఈ విషయం చెప్పాడు.

ధనాపేక్ష విగ్రహారాధనయైతే, ధనాపేక్ష కలిగి ఉంటే విగ్రహారాధికులమని చెప్పాలి. మోషే మొదటిసారి సీనాయి పర్వతము మీదకి ఎక్కి వెళ్ళి దిగిరావటం ఆలస్యం చేస్తే ప్రజలు అహరోను మీద విరుచుకుపడ్డారు. ఆయన –మీ దగ్గర వున్న బంగారం తెమ్మంటే వాళ్ళు వారి చెవులుకున్న బంగారాన్ని అహరోనుకు ఇచ్చారు. అతను విగ్రహాన్ని చేశాడు. విగ్రహానికి వారు వేరే ఐగుప్తు దేశపు దేవుళ్ళ పేర్లు పెట్టలేదు. వారందరు ఐగుప్తు నుండి వారిని వెలుపలికి రప్పించిన దేవుడు అన్నారు. అహరోను అయితే ఆ విగ్రహాన్ని యెహోవా అని, రేపు యెహోవాకు పండుగ అన్నాడు. వారి ధనాన్ని (బంగారమును) వారు దేవునిగా రూపొందించారు. ఐగుప్తీయుల వద్ద నుండి దోచుకొనిన దానితో వారు దేవున్ని తయారు చేసుకున్నారు. ఈ లోకంలో మనం జీవించినంత కాలము తినటానికి, కట్టుకోటానికి డబ్బులు కావాలి. నిజమే! యేసుప్రభువు తన శిష్యులకు నేర్పిన ప్రార్థనలో నేటి అనుదిన ఆహారమును దినదినము మాకిమ్ము అని ప్రార్థించమన్నాడు. కాని నేటి ఆహారమునకు కావలసినంత సొమ్ము మాకిమ్మని అడగమనలేదు. దేవుని సేవకై మనం ప్రార్థన చేసేటప్పుడు ఫలాన పనికి ఇంత డబ్బు ఇవ్వయ్యా అని అడుగుతుంటాము. ఆ డబ్బుతో ఆ పని మనమే చెయ్యాలని, అందువలన కొంత మనకు తెలియకుండానే మన కొరకు ఖర్చు అవుతుంది. మనం చేసే పని దేవుడు చెప్పిన పని అయ్యి వుండాలి. కాని మనం ఏదో ఒక పనిని ఏర్పాటు చేసుకొని ఆ పనికై ఆయనను డబ్బులు అడగకూడదు. ఆయన పని చెయ్యమని చెప్తే, ఆ పనికి డబ్బులు ఇవ్వవలసిన బాధ్యత ఆయనదే కదా! అనేక పనులు మనం చేస్తుంటాము అవన్నీ సేవలో భాగాలే. ఆయన రాజ్యము కొరకే, ఆయన చిత్తము నెరవేరబడుటకే అయితే ఆయనను మనం డబ్బులు అడగటమెందుకు? మనం ఆయన సేవకులము అయితే మన పోషణకై, ఖర్చులకోసం, పిల్లలకోసం ఆయనను అడగటమెందుకు? మనకు ఆయన ఇవ్వాలి ఇస్తాడు. మనం అంతవరకు ఆగలేక అన్యాయము చేస్తాము. ఆయన మర్చిపోయా డేమోనని ఆయనకు సమయ సందర్భాలు తెలియవని అప్పు చేస్తాము. అందువలన తిప్పలు మనకే. ఆయన వచ్చి, ఈ నా సేవా సంబంధమైన పని నిన్నెవరు చేయమన్నారు? అంటే ఏమి జవాబు ఇస్తాము. మీరును, మీకు ఆజ్ఞాపించినవన్నియు చేసిన తర్వాత మేము నిష్ప్రయోజకులమైన దాసులము. మేము చేయవలసినవే చేసియున్నామని చెప్పుడి అన్నాడు (లూకా 17:10). కాబట్టి చెప్పే పని విషయములో మనం ఆలోచించవలసినదే కాని ఆ పని చెయ్యటానికి కావలసిన ధనమును గూర్చి ఆలోచిస్తుంటే అది మనకు విగ్రహము, దానిని మనం ఆరాధించి విగ్రహారాధికులము అవుతాము. దేవుని పని మన ఆలస్యము వలన ఆగుతుందే కాని డబ్బులేక ఆగదు. ఎలాగైనా ఆయన చిత్తము నెరవేర్చబడేటప్పుడు మన ఆరాధన ఆయనను గురించి మాత్రమే కాని విగ్రహము మీదకి పోకూడదు. మన హృదయాన్ని ఏ విషయాలతో నింపుకుంటామో, అది మనకు విగ్రహారాధన అవుతుంది. దేవుని సేవకు కావలసిన డబ్బు కొరకు అమితంగా ఆలోచిస్తూ, ప్రార్థిస్తూ, ఇతరులను ప్రార్థించమని అడగటం ఇవి మన హృదయాన్ని ఆయన నుండి దూరం చేస్తుంది. ఒక స్త్రీ కిరసనాయిలు కొరకు ఉంచిన డబ్బులు చర్చిలో ప్రేరేపితమై దైవజనునికి ఇచ్చినందున ఆమె తన బాధ్యతను మరచిపోలేదు. హృదయంలో తన అవసరమనే విగ్రహాన్ని తొలగించి నందున తన హృదయంలో ఉన్న యేసుప్రభువు ఆమె అవసరాన్ని (కిరసనాయిలు) అధికంగా తీర్చాడు.

ధనము కావలసినంత ఉన్నా, ఒకవేళ ధనాపేక్ష కలిగి సంపాదించినప్పటికీ దేవుని చిత్తము లేకుండా దానిని అనుభవించుట మనకు చేత కాని పని. అందుకే పౌలు 1తిమోతి 6:17లో 'సుఖముగా అనుభవించుటకు సమస్తము మనకు ధారాళముగా దయచేయు దేవుని ఆరాధించవలెను కాని ధనాపేక్ష అనే విగ్రహారాధన వలన మనం ఎంత చేసినా, నటించినా చివరికి వెఱ్ఱి వారమవుతాము. సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవుని యందే నమ్మిక యుంచుడని ఆజ్ఞాపించుము.

# విశ్వము

చంద్రమండలాన్ని చేరినంతలోనే మానవుడు అంత రిక్షాన్ని జయించానని అనుకుంటున్నాడు. అయితే చంద్ర మండలం కేవలం అంతరిక్షం యొక్క అంచు మాత్రమే. అంతరిక్షం మన ఊహలను తడబాటు చేసేటంతటి విశాలమైనది.

కొన్ని నక్షత్రాల యొక్క దూరాన్ని గురించి ఆలోచిద్దాం. మనకు దగ్గర్లో ఉండి మామూలు కంటితో చూడగలిగే నక్షత్రం అల్ఫాసెంటోరి. 40 వేల కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉంది. నీవు కాంతివేగంతో ప్రయాణించగలిగినట్లయితే చంద్రున్ని చేరటానికి ఒకటిన్నర సెకన్లు మరియు సూర్యున్ని చేరటానికి ఎనిమిదిన్నర నిమిషాల సమయం పడుతుంది. కాని అదే వేగంతో అల్ఫాసెంటోరి చేరుకోవాలంటే తొమ్మిదిన్నర సంవత్సరాలు ప్రయాణం చేయాలి. నక్షత్ర సముదాయాలు టెలిస్కోపు సహాయంతో కనబడుతున్నాయి. అవి 650 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాయి. ఇప్పుడు కొన్ని నక్షత్రాల పరిమాణం గురించి చూద్దాము. ఓరియన్ బెల్టులో ఉండే బెటెల్‌గ్యూస్ అనే నక్షత్రం యొక్క వ్యాసం 50 కోట్ల కిలోమీటర్లు. ఈ నక్షత్రం కనుక డొల్లగా ఉన్నట్లయితే అందులో భూమి, సూర్యుని చుట్టూ తన మామూలు కక్ష్యలో పరిభ్రమించవచ్చు. ఎందుచేతనంటే భూమి సూర్యుని చుట్టూ పరిభ్రమించే కక్ష్య వ్యాసం కేవలం 30 కిలోమీటర్లు మాత్రమే.

ఇప్పుడు నక్షత్రాల సంఖ్యను గురించి తెలుసుకుందాం. మన సూర్య కుటుంబం 'పాలపుంత' అనబడే గెలాగ్సీ లేక నక్షత్రవీధిలో భాగం. దీనిలో పదివేల కోట్ల నక్షత్రాలు ఉంటాయి. అందులో సూర్యుడు ఒకటి. మరియు పాలపుంత అనేక అనేక నక్షత్ర వీధులలో ఒకటి మాత్రమే. విశ్వంలో మనం టెలిస్కోపులో చూడగలిగితే కనీసం పదికోట్ల నక్షత్ర సముదాయాలున్నాయి. వాటికి దూరంగా ఇంకా ఎన్నో ఉన్నాయి.

ఈ గ్రహాలు తమ తమ కక్ష్యలలో ఎంత ఖచ్చితంగా తిరుగుతున్నాయో అనేది కూడా చూద్దాము. మనుష్యుని చేత ఎంతో చక్కగా తయారుచేయబడ్డ గడియారము కూడా ఆకాశమందలి నక్షత్రాలంత ఖచ్చితమైనది కాదు. ప్రతి నక్షత్రాన్ని, గ్రహాన్ని సృష్టించి, వాటికి ప్రణాళిక ఏర్పాటు చేసిన ఏదో ఒక అత్యున్నతమైన జ్ఞానము తప్పని సరిగా ఈ విశ్వానికంతటికీ వెనుక ఉండి ఉండాలి. ఎంత విశాలమైనది విశ్వం. ఎంత చిన్నవాడు మానవుడు. బైబిలును వ్రాసిన వారిలో ఒకరు ఈ విధంగా వ్రాశారు. నేను రాత్రివేళ ఆకాశాన్ని నక్షత్రాలను చూసినప్పుడు ఓ దేవా! నీవు ఈ అల్పుడైన మానవుని యెడల ఆసక్తి ఎందుకు చూపుతున్నావో అర్థం చేసుకోలేకుండా ఉన్నాను. అయిన్పూప్పటికీ ఈ విశ్వమంతటికీ సృష్టికర్తయైన దేవుడు మన గురించి జాగ్రత్త తీసికొంటున్నాడు. ఈ అద్భుతమైన సత్యాన్ని బైబిలులో మనం నేర్చుకుంటాము.

ఏదైనా ఒక వస్తువు యొక్క విలువ దాని పరిమాణం బట్టి నిర్ణయమగును. ఒక లక్షాధికారికి ఎకరాల కొద్దీ భూమి ఉండవచ్చును. కాని అతనికి వాని యొక్క చిన్నబిడ్డ తనకున్న ఎంతో భూమికన్నా విలువైనవాడు. దేవుని విషయంలోనూ అంతే. అంతరిక్షం ఎంతో గొప్పది కావచ్చు, నక్షత్రాలు వాటి పరిమాణాంలో మరెంతో పెద్దవి కావచ్చు. కాని దేవుడు మానవుని ఆయన యొక్క మిగిలిన సృష్టికంటే ఎక్కువగా ప్రేమించి కాపాడుతున్నాడు. మానవుడు దేవుని కుమారుడుగా ఉండుటకు, దేవునితో సహవాసం కొరకు సృజించబడ్డాడు. దేవునితో అటువంటి సహవాసం కలిగియుండటం మన ఉనికికి ఒక అర్థాన్ని, ఒక ఉద్దేశాన్ని ఇస్తుంది. మనం సృష్టిలో దేవుని యొక్క గొప్పతనాన్ని చూడగలం కాని దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని, మరియు మన గురించి జాగ్రత్త తీసుకుంటున్నాడని బైబిలు బయలుపరుస్తుంది.

ఇంటర్నెట్‌లో 'పరిశుద్ధత' మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి
Read Our Internet Edition @
**www.holinessmagazine.com**

## పాఠకుల పేజీ

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించుచున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబం ధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియ జేయవచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్థ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉపయో గించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడు తుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజీ. రూ.5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించ బడును. ఈ అవకాశం సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడు తుంది. ప్రతినెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి.


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, తెలుగు క్రైస్తవ సినిమాలు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు, క్రైస్తవ వివాహ వేదిక, మీ ప్రార్థన అవసరతల కొరకు ప్రార్థనా గది... ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి... www.onlinetelugubible.net**

**www.onlinetelugubible.net**




**పాఠకులకు, చందాదారులకు,**

**ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు**

**నూతన సంవత్సర శుభాకాంక్షలు!!**

సాక్ష్యము

# ప్రేమ శ్రేష్ఠమైనది

నాపేరు వై.పద్మాదేవి. పూనూరుగ్రామం. ప్రకాశంజిల్లా యద్దనపూడి మండలం. మాతండ్రిపేరు బోయిన సుబ్బారావు, తల్లి మహాలక్ష్మిల నాల్గవ సంతానంగా హిందూ కుటుంబంలో జన్మించి, విగ్రహారాధనలోనే కొనసాగాను. తల్లిగర్భంలో పిండంగానే పడిపోవలసినదానను, పుట్టాక మాకులంలో ముగ్గురు అబ్బాయిల తరువాత అమ్మాయి పుడితే ఇంటికి అరిష్టం వడ్లగింజవేసి చంపమన్నారు. నా తండ్రి అంత ధైర్యం చెయ్యలేకపోయిన దానిని బట్టి దేవుని అనాది సంకల్పం నా పట్ల కలిగి వున్న దానిని బట్టి నేను బ్రతికి బట్టకట్టినాను. అయితే ఇవేమి అప్పుడు నాకు తెలియవు కాబట్టి నా తల్లిదండ్రుల దేవతలనే నేనూ ఆరాధిస్తూ చాలా మంచి భక్తిపరురాలిని అని మురిసి పోయేదానను. తల్లి ఎంతో కట్టుదిట్టంగా పెంచినప్పటికిని నా హృదయంలో అవిధేయత, తిరుగుబాటుతనం, ప్రేమలేని స్థితి, ఈర్ష్య, అసూయ, పగతీర్చుకొనే స్వభావం, తినడానికి డబ్బుదొరకక పోతే దొంగతనం సైతం చేసేదానను. ఇంకా చెప్పలేనంత మురికితో జీవించాను. ఇలావుంటూ నేను ఆల్‌రైట్, చాలా మంచి దానను, ఎదుటివారందరు చెడ్డవారు. ఇదే నా హృదయస్థితి 16 సంవత్సరాల వరకు.

బాగా తినాలి, త్రాగాలి, అనుభవించాలి, ఎక్కువ సినిమాలు చూడాలి, మంచి ఖరీదైన జీవితం, చక్కటి భర్త ఏవేవో ఊహలు, అయితే మంచి లేనిదాననైనా.... మంచిగా మారాలి అనే కోరిక అంతరంగపు లోతుల్లో ఎక్కడో దాగి వుంది. అనేకులను ఆదర్శంగా తీసుకుని అలా వుండాలని చాలా ప్రయత్నించి విఫలం అయ్యాను. ఇది నా జీవితంలో సాధ్యం కాదని విడిచి పెట్టాను. తోటియవ్వనులు స్వేచ్ఛగా వుంటుంటే నేను అలా వుండడానికి విడిచిపెట్టని " అమ్మను" ఎంతో ద్వేషించేదానను. ఎవరి సువార్త మూలంగా నేను రక్షణ పొందలేదు, ఆపద కాదు, వ్యాధికాదు. బలవంతంగా కాదు, కేవలం ఒక్క స్త్రీ యొక్క (దీనమ్మ) మాదిరికరమైన ప్రవర్తన, జీవితం నన్ను సిలువవైపుకు నా ప్రమేయంలేకుండా త్రోసుకుని వెళ్ళాయి, (ఇదీ అనాది సంకల్పంలో భాగమే) అప్పుడు బైబిల్ చదవడం, వాక్యం రేడియోలో వినడం, ప్రార్థించడం ఆరంభిస్తే. బైబిల్ నన్ను పాపిగా, దోషిగా హృదయవ్యాధి కలిగిన దానిగా ఏమంచి లేని దానిగా ఋజువు చేసింది. అప్పుడు నా పాపాలన్నీ ప్రభువు నాకు బయలు పరచిన దానిని బట్టి అన్నీ దేవుని ఎదుట ఒప్పుకోవడమే కాక మనుష్యుల దగ్గర సైతం (పరిక్షల్లో వ్రాసినకాపీలతో సహా) ఒప్పుకొని విడిచిపెట్టాను. ఆ క్రొత్త జీవిత ఆరంభం ముందెన్నడూ లేని సంతోషాన్ని, సమాధా నాన్ని నాకిచ్చింది. అందరితో మంచిగా వుండడాన్ని నాకు నేర్పింది. లోకంనుండి వేరు కావాలనే కోరిక బలీయంగా కలగనారంభించింది. (కొంచెం కొంచెంగానే నాలో మార్పు జరిగింది. ఇప్పటికీ నేను మార్చు కోవలసింది మిగిలి వున్నట్లుగా నేను గ్రహిస్తాను) అలా వేరైన కొద్దీ దేవునితో నాస్నేహం బలపడసాగింది. నాకంటూ (దేవునితో) ఒక ప్రపంచం సృష్టించుకుని అందులో దేవుడు నేను మాత్రం కలుసుకుంటూ వుండేవారము. ఆయన ప్రతిరోజూ నాతో మెల్లని స్వరం ద్వారా మాట్లాడుతూ నన్ను సరి చెయ్యడం ఆరంభించారు. విన్నమాటకు విన్నట్లుగా లోబడేదానను. అప్పుడు నాకు కలిగే హృదయానందం వర్ణనాతీతం సంఘ సహవాసాన్ని నేను కలగిలేను అనే విషయం గమనించాలి. యవ్వనస్తులు చర్చీలకని వెళ్ళి రోడ్డుల మీద తిరగకూడదని నన్ను ఇంట్లోనే వుంచారు.

1987లో నా 19వ సంవత్సరంలో పూర్తిగా అన్యుడైన (వై.యు రమణ) చేతిలో భార్యగా పెట్టబడినాను. నేను ప్రార్థన చేసుకుంటానని ముందే చెప్పారు నా తల్లిదండ్రులు, అయితే వారు కూడా ప్రార్థన వరకు అభ్యంతరంలేదు గాని చర్చికి మాత్రము వెళ్ళడం కుదరదు అని ఖండితంగా ఆజ్ఞాపించారు.

అప్పుడు ప్రభువా ఒక అన్యుడిచేతికి ఎందుకు అప్పగించావు నన్ను అని ప్రశ్నించాను. ప్రభువు నాతో మెల్లని స్వరం ద్వారా.... దీపం లేని స్థలంలో నిన్నొక దీపంగా చేస్తాను అన్నారు. అంతే ఆ మాటను ఆధారం చేసుకుని బ్రతుకు తున్నాను. అన్యుల ఆచారవ్యవహారాల్లో నేను కొనసాగ లేకపోయేదానను. అందునుబట్టి ఎన్నో సమస్యలు, వత్తిళ్ళు, పోరాటాలు ఎదుర్కోవలసి వచ్చింది. ఓడిపోయాను, చచ్చి బ్రతికాను, రాజీపడ్డాను. కానీ క్రీస్తును మాత్రం హృదయం లోనుండి పోగొట్టుకోలేదు. స్తోత్రం ఇద్దరు మగ పిల్లలనిచ్చి ప్రభువునన్ను దీవించారు. అయితే నేను వారికి లోబడి జీవించిన దానిని బట్టి అత్తింటివారు పిల్లలకు క్రీస్తుని నేర్పే విషయమై అభ్యంతర పెట్టలేదు. నా పిల్లలిద్దరికి క్రీస్తుని బాల్యంలోనే నేర్పించే భాగ్యం నాకు కలిగింది. (మేము చిన్నగంజాం నుండి ఒంగోలుకువచ్చాము.)

ఒక సమయంలో అనుకోకుండా స్టువర్ట్‌పురంలో(జో) జాషువాడానియేల్ గారి మీటింగ్స్‌కి (నాభర్త పర్మిషన్ మేరకే) వెళ్ళాను. ఆ తొలి అనుభవంలోనే ప్రభువు నన్ను ముట్టినారు. “ప్రేమశ్రేష్టమైనది” అనే బుక్కు ద్వారా పట్టబడినాను. క్రైస్తవ్యం అంటేనే ప్రేమని ప్రేమలేనివాడు దేవునికి సంబందించినవాడు కాదని నేర్చుకున్నాను. ఎంతో కొంత ప్రేమ నాలో ఆరంభ మైంది అది మాదిరి జీవితంగా నా భర్త గమనించి కాస్తంత స్వేచ్ఛను ఇచ్చాడు. భక్తి జీవితంలో, ఆసమయంలోనే “మైకేల్” గారు అనే దైవజనుడి పరిచయం, ఆయన వారానికి ఒకమారు వచ్చి వాక్యం చెప్పడం, దేవునితో ఎలా వుండాలి, భక్తి ఎలా చెయ్యాలి అనే అనుభవాలు నేర్పినాడు, ఆ తరువాత ఎరుగకుండానే నాలో దైవాత్మ పనిచెయ్యనారంభించింది. నాచుట్టూ వున్న నశించి పోతున్న ఆత్మలకొరకు ఎంతో కన్నీరు కార్చడం జరిగేది, అలా ప్రార్థించినప్పుడు ఒక్కొక్కరూ నావైపు ఆకర్షించబడడం వారికి ప్రేమతో పాటు ఆదరణ, కాస్తంత దైవ వాక్యం చెప్పి ప్రార్థించి పంపేదాన్ని. దేనికొరకు ప్రార్థించాము దానిని పొందేవారము. అదినాకు చాలా విచిత్రంగా అనిపించేది దేవుడు ఇస్తున్నాడు కదాని..... ఒక కుంటి పిల్ల (రెండు కాళ్ళు చచ్చుబడిన) నడవాలని ప్రార్థించాను కొన్ని దినములలో నడిచింది. అద్భుతం. దేవుడు దేనినైనా చేస్తాడు అనే గ్రహింపు వచ్చింది. అయితే ఏ మంచిలేని నేను ప్రార్థించినప్పుడు ఇలా ఎందుకు చేస్తున్నావు? అని ప్రశ్నించాను దేవున్ని. 2దిన 7:12ద్వారా ప్రభువు నాతో మాట్లాడి నాడు. ఈస్థలం కోరుకుని పరిశుద్ధపరచాను, ఇక్కడి ప్రార్థన మీద నా కనుదృష్టి వుంటుంది. నా చెవులు దానిని ఆలకి స్తాయి. అనే వాక్యం ద్వారా మాట్లాడినప్పుడు కృతజ్ఞతతో నాహృదయం పగిలింది. కన్నీరు ఏరులైంది. దానితోనే ఆయన పాదాలు తడిపి స్తుతించాను.

ఇంతేకాకుండా ఒక దినం నిద్రిస్తున్న నన్ను ఎవరో తట్టిలేపారు అక్కడ ఎవ్వరు లేరు. కాని ఒక స్వరం:- యెషయా 60వ అధ్యాయం చదువు అని చెప్పారు. లెమ్ము తేజరిల్లుము నీకు వెలుగు వచ్చియున్నది. అలా ప్రభువు నన్ను సేవకు పిలిచారు. ఆ తరువాత అనేకమైన వాగ్దానాలు, దర్శనాల ద్వారా, కలల ద్వారా ప్రభువునన్ను సిద్ధపరచినారు. ఒక భయంకర శోధనలో నా భర్త బాప్తీస్మానికి పర్మిషన్ ఇవ్వటం జరిగింది. బాప్తీస్మము తీసుకున్నాను. ఇప్పుడు సేవ కొనసాగిస్తున్నాను. నా దగ్గరకు వచ్చిన వారితో రోజూ ఒక గంట ప్రార్థనా పరిచర్య ఆరంభించమని (పీటర్ పాల్ గారు గుంటూరు యల్.ఇ.యఫ్) ద్వారా ప్రభువే నన్ను హెచ్చరించారు. దాదాపు “మూడుసంవత్సరాలు” రోజు 3గం॥లు మిద్దెమీద ఎండలోనే (ప్రక్కింటి చెట్టు నీడకొంచెం వుండేది) 5వరకు ప్రార్థించే వారము. దేవుడు ఇంకా గొప్పకార్యాలు చెయ్యనారంభించాడు. అనేక ఆత్మలు అక్కడికి ఆకర్షించబడినాయి. రోగులు బాగవుతున్నారు, దయ్యాలు వెళ్ళిపోతున్నాయి. ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుంది. అయితే జయజీవితంలేని దాన్ని కాబట్టి సాతానుతో పోరాడడం నాకు చేత కాలేదు. తరచూ వ్యాధి భాధ, సమస్యలు, పోరాటాలు, ఇంట్లో అసమాధానం ఎన్నో విషమపరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చింది. పరిస్థితి ఇలా ఎందుకుందో నాకు తెలియకపోయినా కలగినదాన్ని గట్టిగా పట్టుకుని శోధనకాలం దాటుకోవడానికి ప్రభువు కృప నిచ్చాడు స్తోత్రం.

# బైబిలు కథలు - మోషే

మోషే ఫరో కొరకు ప్రార్థించగా ఈగల గుంపులు ఐగుప్తు దేశమును విడిచిపోయాయి, కానీ ఫరో తన హృదయాన్ని ఇంకా కఠినము చేసుకొని దేవుని ప్రజలను పంపలేదు. అప్పుడు మోషే దేవుడు చెప్పినట్లు ఫరో దగ్గరకు వెళ్ళి దేవుని ప్రజలను పంపలేదు గనుక రేపు పొలములో ఉన్న పశువుల మీదకు తెగులు వస్తుంది అయితే మా దేవుడే నిజమైన దేవుడని తెలిసేలా ఇశ్రాయేలీయుల పశువులకు ఏ హాని జరుగదు అని చెప్తాడు. మోషే చెప్పినట్లే ఐగుప్తీయుల పశువులన్ని చచ్చాయి అయితే ఇశ్రాయేలీయుల పశువులలో ఏ ఒక్క దానికి కూడ హాని జరుగలేదు. అయినప్పటికి ఫరో తన నిర్ణయం మార్చుకోలేదు. అప్పుడు మోషే ఫరో ఎదుట ఆవపుబుగ్గి తీసుకొని ఆకాశము వైపు చల్లుతాడు. ఆ ఆవపుబుగ్గి ఎవరెవరి మీద పడిందో వారందరు పొక్కులు, దద్దుర్లతో బాధపడ్డారు. మనుష్యులే కాదు జంతువులు కూడా. అయినప్పటికి ఫరో ఇశ్రాయేలీయుల విషయంలో తన నిర్ణయం మార్చుకోలేదు. అప్పుడు దేవుడు మోషేతో చెప్పినట్టు మోషే ఆకాశము వైపు తన చెయ్యి ఎత్తగా ఆకాశము నుండి ఎన్నడు ఎరుగని భయంకరమైన వడగండ్లు, పిడుగులు పడ్డాయి. ఐగుప్తు దేశములో బయట వున్నదంతా నాశనమైంది. మోషే మరల ఆకాశమువైపు తన చేతులెత్తగా వడగండ్లు, పిడుగులు ఆగిపోవడం చూసి ఇంకా తన ఆలోచనను దృఢపరుచుకున్నాడు ఫరో. అందుకు మోషే ఫరోతో నీవు మా జనులను పంపనందుకు మా దేవుడు మీ పొలంలోకి మిడతలను రప్పిస్తాడు అని చెప్తాడు. దాంతో ఫరో సేవకులు ఫరోతో ఎన్నాళ్ళు మనకీ కష్టాలు, ఇశ్రాయేలీయులను పంపివేయమని సలహా ఇవ్వగా ఫరో మోషే అహరోనులను పిలిపించి మీ దేవున్ని సేవించుటకు ఎవరెవరు వెళ్తారు అని అడగగా మోషే ఇశ్రాయేలీయులందరు వారి వారి పిల్లలు, పశువులతో సహా వెళ్తాము అని చెప్తాడు. అప్పుడు ఫరో మీరు చెడ్డ ఆలోచన గలవారు, మీ పిల్లలను మిమ్మల్ని ఎలా పంపిస్తాను? నా కళ్ళముందు నుండి వెళ్ళి పోండి అని కోప్పడ్డాడు. అప్పుడు దేవుడు మిడతలను ఐగుప్తు పొలం లోనికి పంపగా అవి మిగిలివున్న కొద్ది పంటను నాశనం చేస్తాయి. అయితే మరల ఫరో బ్రతిమాలగా మోషే దేవునికి మొరపెట్టగా దేవుడు మిడతలను ఆ దేశమంతటి నుండి తీసివేశాడు. అయినా ఫరో తన నిర్ణయం మార్చుకోలేదు. అప్పుడు దేవుడు మోషేతో ఆకాశము వైపు తన చెయ్యి ఎత్తమనగా మోషే చెయ్యి ఎత్తగా ఐగుప్తు దేశమంతా చిమ్మ చీకటి కమ్మెను. మూడు రోజులు ఐగుప్తుదేశము చీకటిలో ఉండెను కానీ ఇశ్రాయేలీయుల ఇళ్ళల్లో వెలుగు ఉండెను. అప్పుడు ఫరో మోషేతో మీ దేవున్ని ఆరాధించుటకు మీ పిల్లలు పెద్దలు అందరు పోవచ్చు కానీ మీ పశువులమందలు మాత్రం పోనివ్వను అవి ఇక్కడే ఉండాలి అన్నాడు అందుకు మోషే మేము మా దేవునికి బలి అర్పించాలి కాబట్టి ఒక్క పశువును కూడ ఐగుప్తులో వదలము అని అన్నాడు. ఈ మాటలు వినగానే ఫరో కోపంతో ఇక ఎప్పుడు నన్ను కలవడానికి రావద్దు, ఒకవేళ వస్తే ఖచ్చితంగా నిన్ను చంపేస్తాను అన్నాడు. మోషే అక్కడి నుండి వెళ్ళిపోతాడు.




దేవుడు మోషేతో ఇశ్రాయేలీయులందర్ని పంపించేలా

ఐగుప్తీయుల ఇళ్ళలో మొదటి సంతానం అంటే సింహాసనం మీద ఉన్న ఫరో తొలిపిల్ల మొదలుకొని తిరుగలివిసిరెదాని తొలిపిల్ల వరకు అందరు చనిపోతారు అప్పుడు ఐగుప్తు జనులు మిమ్మల్ని పోనిస్తారు అని చెప్తాడు. మోషే, దేవుడు చెప్పినదంతా ఫరోతో చెప్తాడు. అయినా ఫరో హృదయం కఠినపరుచుకొని మోషే మాట వినలేదు. దేవుడు మోషేతో ఇశ్రాయేలీయులందరిని ఐగుప్తీయుల నుండి వెండి, బంగారు నగలను తీసుకొనమని చెప్తాడు. అంతేకాక దేవుడు ఇశ్రాయేలీయుల ప్రధమ సంతానమునకు ఏ హాని చేయకుండులాగున ప్రతి ఇంటివారు ఆ నెల పదవ రోజున నిర్దోషమైన ఒక మేకపిల్లను కాని ఒక గొఱ్ఱెపిల్లను కాని తీసుకొని పదునాల్గవ రోజు వరకు తమ దగ్గరే ఉంచుకొని ఆ రోజు సాయంకాలమున దానిని చంపి దాని రక్తములో కొంచెం తీసి ఇంటి ద్వారబంధపు నిలువుకమ్మీల మీద చల్లాలి మరియు ఆ రాత్రే కాల్చబడిన ఆ మాంసమును పొంగని రొట్టెలతో తినాలి. మరునాటి ఉదయం వరకు ఏది మిగల్చ కూడదు. మిగిలిన ఆహారాన్ని అగ్నితో కాల్చివేయాలి. దానిని తినేటప్పుడు చెప్పులు వేసుకొని త్వరపడుచు తినాలి. ఇది యెహోవాకు పస్కాబలి. ద్వారబంధుల మీద రక్తము చూసి మరణము మీ ఇళ్ళను దాటిపోతుంది. కాబట్టి కఠినమైన ఐగుప్తు దాస్యములో నుండి గొప్ప మహత్కార్యములతో మిమ్ములను విడిపించిన దేవున్ని, విడుదల పొందిన ఈ రోజును తరతరములు జ్ఞాపకము చేసుకుంటూ ఈ పస్కా బలిని ఆచరించాలి అని చెప్పాడు. ఇశ్రాయేలీయులందరూ దేవుడు ఆజ్ఞాపించినట్లు చేస్తారు. పస్కాబలి ఆచరించిన ఆ రాత్రే ఐగుప్తీయుల తొలి సంతానము అనగా ఫరో మొదలుకొని ఫరో సేవకుల మరియు పశువుల తొలిపిల్లలు కూడ చనిపోయెను. ఆ రాత్రి ఐగుప్తులో మహాఘోష పుట్టింది. అప్పుడు ఫరో మోషే అహరోనులను పిలిపించి మీరు మీ దేవున్ని సేవించుటకు వెళ్ళండి అని చెప్తాడు. అప్పుడు ఇశ్రాయేలీయులు ఐగుప్తీయులను అడిగి బంగారు, వెండి నగలను తీసుకొని రామసేసు నుండి సుక్కోతుకు ప్రయాణ మయ్యారు. వారు పిల్లలు గాక ఆరు లక్షల కాల్బలం. వారు ఐగుప్తులో ఉన్న కాలం 430 సంవత్సరాలు. మోషే ఇశ్రాయేలీయులు ఐగుప్తునకు రావడానికి కారణమైన యోసేపు ఎముకలను తీసుకొని బయలుదేరారు. అన్ని సంవత్సరాలుగా కఠిన దాస్యంలో ఉండి ఆ రోజు విడుదల పొందారు. దేవుడు వారికి పాలు, తేనెలు ప్రవహించు కనాను దేశాన్ని స్వాస్థ్యంగా ఇస్తానని వాగ్దానం చేశాడు. అయితే దేవుడు వారిని ఎఱ్ఱసముద్రపు అరణ్య మార్గమున నడిపించాడు. కాబట్టి వారు సుక్కోతు నుండి ప్రయాణమై ఏతామునకు వస్తారు. వారు పగలు రాత్రి ప్రయాణం చేయులాగున దేవుడు పగలు మేఘస్తంభములోను, రాత్రి అగ్నిస్తంభములోను ఉండి వారికి ముందుగా నడిచాడు. వారు అడవి వైపుగా బయల్దేరి దేవుడు చెప్పినట్టుగా సముద్రపు ప్రాంతమునకు వచ్చారు అయితే ఐగుప్తులో ఉన్న ఫరో తన నిర్ణయం మార్చుకొని ఎలాగైనా ఇశ్రాయేలీయులను పట్టుకొని వారిని మరల బానిసలుగా చేయాలని తన సైన్యముతో రధములతో దేవుని జనాంగాన్ని తరుముకుంటు రాగా వారు అది చూచి భయపడి మోషేతో ఇప్పుడెలా? ముందు ఎఱ్ఱ సముద్ర మున్నది, వెనుక ఫరో సైన్యమున్నది, ఎటూ తప్పించుకో డానికి దారి లేదు అన్నారు. అప్పుడు మోషే దేవుడిచ్చు రక్షణను నిలబడి చూడండి అని తన కఱ్ఱను సముద్రం వైపు చాపగా దేవుడు పెద్ద గాలిని విసిరేలా చేసి సముద్రపు నీళ్ళని రెండు పాయలుగా చేసి వాటి మధ్య ఆరిన నేలను చూపించగా ఇశ్రాయేలీయులు ఆరిన నేలపై నడిచి ఎఱ్ఱ సముద్రాన్ని దాటి షూరు అరణ్యంలోకి చేరే వరకు దేవుడు సముద్రపు నీటిని రెండు వైపులా గోడలా నిలబెట్టాడు. ఇశ్రా యేలీయులు సముద్రాన్ని దాటేంత వరకు ఫరో సైన్యం రాకుండా దేవుడు ఆపాడు. ఇశ్రాయేలీయులు సముద్రాన్ని దాటగానే ఫరో సైన్యం ఇశ్రాయేలీయులను పట్టుకోడానికి ప్రయత్నించగా దేవుడు పాయలుగా ఉన్న సముద్రాన్ని కలిపి ఫరో సైన్యాన్ని ముంచి వేసి ఇశ్రాయేలీయుల్ని కాపాడాడు.

ఎంత ఆశ్చర్యమో కదా! దేవుడు తన బిడ్డల కోసం సముద్రాన్ని పాయలుగా చేసాడు. అటువంటి గొప్ప దేవుడు మన దేవుడు. దేవుడు, మనకు అసాధ్యమనిపించే పనులను కూడా తన బిడ్డలు కొరకు అవలీలగా చేసి తన ప్రేమను వెల్లడిపరుస్తాడు.

**ఆధునిక దృక్పథం**

# క్రొత్త కోణాలు

## 1. జక్కయ్య ఉదంతం

(క్రీ॥పూ॥ 1500లో మోషే ధర్మశాస్త్రము వెలువడింది. క్రీస్తు అవతరింటకు 1500సం॥లలో అది శాస్త్రులు, పరిసయ్యులు యాజకుల చేతుల్లో వక్రీభవనము చెంది పారంపర్యా చారంగా, వేషధారణగా, యెరూషలేము దేవాలయ కేంద్రితంగా మారిపోయింది. యేసు దీనిని సంస్కరించాడు. ధర్మశాస్త్రాన్ని కొట్టివేయటానికి రాలేదన్నాడు ;కాని, ధర్మశాస్త్రములోని ఎన్నో అంశాలకు కొత్తకోణాల్లో భాష్యం చెప్పాడు. క్రీస్తు వచ్చికూడా 2000 సం॥లు అవుతుంది. 3వ సహస్రాబ్దిలో అడుగిడబోతున్నాం. క్రీస్తు ఉద్దేశించిన క్రొత్తకోణాల్లో వాక్యాన్ని పరిశీలించడమే ఈ ప్రయత్నం).

**పొట్టి జక్కయ్య మీద ఎన్నో ప్రసంగాలు వింటాం, వ్యాఖ్యలు చదువుతాం. తద్వారా మనకు కలిగే సాధారణ అవగాహన - జక్కయ్య ఒక కిరాతక రోమా కిరాయి సుంకరి అని, సాదా ప్రజల నోరు కొట్టి ధనవంతు డయ్యాడని, పరమ పాపిష్టి అని! అట్టి నీచుణ్ణి యేసు సంధించాడని, తత్కారణంగా తన అక్రమ ఆస్తిలో సగం బీదలకిస్తానన్నాడని, అన్యాయంగా తీసుకొన్న దానికి నాలుగు రెట్లుగా తిరిగి ఇస్తానన్నాడని, దానితో అతని యింటికి రక్షణ వచ్చిందని యేసు కితాబు ఇచ్చాడని. ఎందుకో జక్కయ్య మీద దురభిమానం ఏర్పరచు కొంటారు. ధనవంతులంతా పాపులు, బీదలంతా కాదని కూడా అనుకుంటారు. ధనవంతులకే పాపక్షమాపణ అవసరమని కూడ లోలోన తీర్పు తీరుస్తారు!**

అందుకు ప్రతిగా జక్కయ్య ఉదంతాన్ని క్రొత్త కోణాల్లో చూద్దాం. జక్కయ్య ఉదంతం ఒక ఉపమానం కాదు. అది ఒక వాస్తవ ఘట్టం. అంటే దానికి మన యిష్టం వచ్చిన భాష్యం చెప్పటానికి అదొక 'ఆర్టబాన్' లాంటి ఊహా సృష్టి కథకాదు. కనుక బైబులులో చెప్పిన మాటల మేరకే అతనిని అర్థం చేసుకొందాం.

అసలు జక్కయ్య అనే పేరుకు హెబ్రీ భాషలో పవిత్ర (Pure), నీతిగల (Righteous) అని అర్థం. అతడు పొట్టివాడని బైబులులో ఉందిగాని జిత్తులమారి అని లేదు. శారీరకంగా పొట్టివాడని ఉందిగాని ఆత్మీయ కురచదనం ఉందని లేదు.

తెలుగు బైబులులో అతడు సుంకపు గుత్తదారుడనే ఉంది కాని ఇంగ్లీషు బైబులులోవలె 'Chief 'అని లేదు. గుత్తదారుడు అంటే ఒక పనిని గుత్తకు (Contract) తీసుకొన్న వాడని. అంటే రోమీయులకు ముందుగానే నియమిత ధనం గుత్తగా చెల్లించి ఆ ప్రాంతంలో పన్నులు వసూలు చేసే కాంట్రాక్టు పనివాడని. అంటే అతడు వస్తుతః ధనికుడై యుండాలి. పన్నులు వసూలు చేయటంలో లాభం ఉంటుంది. కాని, రోమీయులు నిర్ణయించిన రేట్లకన్నా ఎక్కువ వసూలు చేస్తే వారు ఊరుకోరు. అతడు ప్రజలను పీడించి, వేధించి అక్రమంగా సంపాదించాడని బైబులులో లేదు. కనుక, అతడు కేవలం వృత్తిరీతిగా రోమీయుల కొలువులో ఉన్న యూదుడేగాని అనాచార భ్రష్టుడైన యూదుడనే ధ్వని బైబిల్లో లేదు. మత్తయి (లేవి) కూడా సుంకరియే. యేసు పిలువగానే వెంబడించిన వాడు. కనుక, సుంకరులందరు చెడ్డవారని కాదు.

అయితే, ఆనాటి యూదుల దృష్టిలో మాత్రం పన్ను వసూలు చేసే వృత్తిలో ఉండే యూదులంటేనే అసహ్యం. యూదులను బానిసలుగా అణగార్చే దొరతనానికి వారు తొత్తులనే కాకుండా అక్రమంగా పై సంపాదనకు అవకాశం ఉండే కొలువులో ఉండేవారని కూడ వారిని అపరిశుద్ధులుగా ఎంచేవారు. వారితో 'భక్తిపరులైన' యూదులు సాంగత్యము చేయరు. మత్తయి ఇంటికి భోజనానికి కూర్చున్నప్పుడు కూడ పరిసయ్యులు యేసును తప్పుపట్టారు. 'సుంకరులు=పాపులు' అనేది వారి సమీకరణం (మత్తయి 9:10). అదొక దురభిమానం.

ఆ మాటకొస్తే పాపులు కానివారెవరు? బైబులు ప్రకారం, 'నీతిమంతులు లేరు, ఒక్కడును లేడు' (కీర్తన 14:2-3, రోమా 3:10-12) వంటి అనేక వచనాలు లేవా? కేవలం కొన్ని బాహ్యాచారాలు, పారంపర్యాచారాలు చేసినంత మాత్రాన పరిసయ్యులు పరిశుద్ధులు, సుంకరులు పాపులు అవుతారా?

అయితే, యేసుకూడ ధనవంతులంటే మంచి అభిప్రాయం కనపరచలేదు (లూకా 12:16-26, మత్తయి 19:16-26). 'ధనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుట కంటే సూది బెజ్జములో ఒంటె దూరుట సులభమ'ని యేసు చమత్కరించాడు (మత్త. 19:24). అయినా, యేసుకు, పరిసయ్యులకు (ఈనాటి బోధకులకు) ముఖ్య వ్యత్యాసమేమంటే -- అట్టి ధనవంతుల వద్దకు, పాపులని కేటాయింపబడిన వారి యొద్దకు యేసు వెళ్ళాడు. ఈనాటి బోధకులు ధనవంతుల దగ్గరకు పోతారేమో గాని 'పాపుల' యొద్దకు పోతారో లేదో?

జక్కయ్య అక్రమ ఆస్తిపరుడనటానికి ఆస్కారమిచ్చింది ఆయన మాటలను అపార్థం చేసుకోవటం వల్లనో యేమో! ఆనాడు ప్రభువు సమక్షంలో ఆయన రెండు గంభీర ప్రకటనలు చేశాడు.

1. 'నా ఆస్థిలో సగము బీదలకిచ్చుచున్నాను' (వ8a). జక్కయ్య ఆస్థి అక్రమ సంపాదన అయి ఉంటుందని మనం అంచనా వేస్తుంటాం. కాదని నా మాట. బీదల (అక్కరలో ఉన్నవారి) కిచ్చేది దేవుని కిచ్చినట్లు. 'మిక్కిలి అల్పుడైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను' (మత్త. 25:40). జక్కయ్య ఆస్థి అక్రమ సంపాదనైతే యేసు దానిని అంగీకరిస్తాడా? ఆది. 14:21-24లో సొదొమ రాజు యుద్ధములో వచ్చిన దోపుడు సొమ్మును అబ్రాహామున కియ్యబోగా అందులో ఒక్క నూలుపోగైనను తీసుకోలేదు. అదే అబ్రాహాము తన (క్రమసంపాదన) అన్నిటిలో మెల్కీసెదెకునకు పదియవ వంతు ఇచ్చెను (వ20). కనుక, జక్కయ్య తన ఆస్థి దోపుడు సొమ్ము కాదని తెలిసియే ఆ విధముగా ప్రదానం (offer) చేశాడని నా వాదన!

2. 'నేనెవని వద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసుకొనిన యెడల అతనికి నాలుగంతలు మరల చెల్లింతును' (వ8b) అన్న మాటలు చదివి, ఆహా, అతడు లోకుల సొమ్ము అన్యాయంగా తీసుకోబట్టే అలా అన్నాడని మనం దుడుకైన నిర్ణయానికి వస్తాం. దానినే ఒక క్రొత్తకోణంలో పరిశీలిద్దాం. ఈ రెండో ప్రతిపాదన చేసేసరికి తన ఆస్థిలో సగమే తనకు మిగులుతుంది. ఈ ఆస్థి అక్రమంగా తీసుకొన్నదైతే దానిని తిరిగి యియ్యటానికి నాలుగంతల ఆస్థికావాలి. అది ఎక్కడ నుండి వస్తుంది? అలాంటి చెల్లించుకోలేని (vain) ప్రతిపాదనలు యేసు ముందా? లేక కొంత భాగం దోపుడు సొమ్మయితే అది మొదటి సగంలో భాగమై యుండదా! ఈ కారణాలను బట్టి, జక్కయ్య ఈ ప్రకటనను ఒక వినయ పూర్వక సవాలుగా చేసినట్లని నా భావన. **f** తో మొదలు పెట్టే సవాళ్ళు వ్యతిరేకార్థం కూడ యిస్తాయి. కనుక, జక్కయ్య, ప్రభువు 'ఏదుట నేను ఎవరి దగ్గర ఏమీ తీసుకోలేదు ప్రభూ! ఒకవేళ తీసుకొని ఉంటే మాత్రం దానిని వారికి నాలుగు రెట్లుగా తిరుగ ఇచ్చివేస్తాను', అని.

ఈ 'నాలుగురెట్లు' నేది మోషే ధర్మశాస్త్రంలో ఒక గొఱ్ఱెను దొంగిలించి దాని నమ్మినా, చంపినా అందుకు పాప ప్రాయశ్చిత్త పరిహారంగా నాలుగు గొఱ్ఱెలనియ్యవలసి ఉంది (నిర్గ. 22:1). అలాంటి ధర్మశాస్త్ర నిష్ణాతుడు జక్కయ్య అని నా భావన. కనుక, జక్కయ్య వృత్తికి సుంకరియేగాని ప్రవృత్తిలోగాని, చిత్తశుద్ధిలోగాని వేషధారులైన పరిసయ్యుల (బోధకుల) కన్న సదాచారి, దైవభయంగల మంచి యూదుడని నా భావన. అందుకే యేసు 'ఇతడును అబ్రాహాము కుమారుడే' అని స్వయంప్రేరకం (spontaneous) గా కితాబు ఇచ్చాడు.

క్రొత్తకోణాల్లో ఈ ఉదంతాన్ని చూట్టంవల్ల మనలో కొన్ని సరిక్రొత్త ఆలోచనలు కలగాలి.

**మొదటిది:** ఒకరు 'పాపి' అయ్యేది ధనవంతుడైనందున లేక ఒక వృత్తి (సుంకరి) వలన కాదు. దేవుని ఆజ్ఞలను మీరిన వారు పాపులౌతారు. పాపులనే వారు ఒక ప్రత్యేక తెగకాదు. 'ఏ భేదమును లేదు అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు' (రోమా 3:23).

**రెండవది:** పాపి ఎవరైనా, పాపమెంతదైనా యేసును చేర్చుకొనుట ద్వారా పరిశుద్ధులుగా తీర్చబడతాం. అందుకు మారుమనస్సు ప్రధానం. మారుమనస్సును ఎన్నో విధాలుగా నిర్వచింపవచ్చు. అయితే, యేసులేని దశ, దిశలో ఉన్నవారు యేసుగల దశ,దిశలో ప్రవేశించుటకు నిశ్చయించు కొనుటయే మారుమనస్సు. దానికి మొదటిమెట్టు జక్కయ్యవలె ఒక త్యాగము చేయుట. తనకు ఆటంకమైన ఆస్థిని వదలుకొనటానికి సిద్ధమయ్యాడు. మనంకూడ మనకవసరంలేని పొగత్రాగుట, మద్యం త్రాగుట మొదలైన వాటిని త్యజించటం ద్వారా మొదటిమెట్టు తీసుకోవచ్చు. కొందరు అతివాదులు అన్ని అనర్థాలు వదలి క్రైస్తవుల మౌతామంటారు. అది ఒక మిథ్య, భ్రమ. రక్తమాంసాల రసాయనమే పాపం. కనుక, మనలో రక్తమాంసాలు చలనత్వంలో ఉండేంత వరకు ఏదో ఒక పాపం ఉంటూనే ఉంటుంది - వ్యభిచారం, నరహత్యలాంటివి కాకపోవచ్చు. ఆశామోహాలు, అసూయ మత్సరాలు మొదలైన కంటికి కానరాని పాపాలు కావచ్చు. కనుక, మనం తొలిమెట్టు తీసుకోవాలి, ఆ దశలో, దిశలో ఎదగటానికి ప్రాకులాడాలి -- దేవుని కృపలో, విశ్వాసంలో.

**మూడవది:** 'ఇతడు అబ్రాహాము కుమారుడే ఎందుకనగా నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది' (వ9)అని చదవగానే, జక్కయ్య అబ్రాహాము కుమారుడు కనుక అతనికి రక్షణ వచ్చినది అన్నట్లు తలస్తాము. దానికి కారణం పాతనిబంధన బోధ. దేవుడు అబ్రాహాము సంతతి కిచ్చిన వాగ్దానం. కాని, ఇక్కడ చెప్పినది --'ఈ యింటికి రక్షణ వచ్చినది, ఆ కారణంగా ఇతడు అబ్రాహాము కుమారుడే. అనగా, రక్షణ క్రీస్తే. ఆ క్రీస్తే ఆనాడు జక్కయ్య యింటికి వచ్చాడు. ఇంటికి వచ్చిన మాత్రానే కాదు. జక్కయ్య ఆయనను స్వీకరించాడు, అందుకు గుర్తు ఒక మారుమనస్సు క్రియా వాగ్దానం చేశాడు. అందువలన అతడు అబ్రాహాము కుమారుడు -- రక్షణకు సంకేతమైన కనాను (పరమ కనాను) వాగ్దత్త పుత్రుడయ్యాడు. కేవలం క్రైస్తవ మతస్థుడైనంత మాత్రాన రక్షణకు పాత్రులు కారు.

**నాల్గవది:** అన్నిటికన్నా నన్ను కలచివేసేది -- యేసు, జక్కయ్య యింటికి పోతే, 'పాపి' యింటికి పోయాడని వెలుపల నిలిచి కారుకూతలు పలికిన స్వనీతిపరులైన 'అందరు',అంటే శాస్త్రులు, పరిసయ్యులు (బోధకులు) అగ్రగాములు సుమా! ఈ ధోరణిలో ఎంతో మంది 'విశ్వాసులు', 'బోధకులు', 'సంఘాలు' ఉంటున్నారు. వీరు ఒక ప్రత్యేక కూడికగా ఏర్పడి, తాము పరిశుద్ధులమని, యితరులు పాపులని వ్రేలు పెట్టి చూపుచున్నారే కాని 'పాపులైన' వారింటిని వెదకుచూ పోవుచున్నారా? వారిలో మార్పు తెచ్చుటకు ప్రయత్నించుచున్నారా?

'అగణ్య పాపియని త్రోయక -న
న్ను గూర్చి తన సుతుని దాచక
తెగించి మృతికొప్పగించి పాపపు
నెగుల్ దిగుల్ సాగ-సుగా నణంచెను'

అన్న పురుషోత్తము చౌదరి మాటలు గుర్తుకు రావా? క్రీస్తు తన మహా వైభవోపేతమైన స్థితి (ఫిలి.2:6-8) ని విడిచి, రిక్తునిగా పాపులను రక్షించుటకు ఈ పనికి మాలిన లోకములోనికి రాగా నేటి గుడి కామందులు, సహవాసముల 'పరిశుద్ధులు', పాపులను వెదకుచు పోవుచున్నారా? లేక వారిని వదలి వేయుచున్నారా?

---

**"నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను" లూకా 19:10.**

---

భారతదేశంలో **97.5%** క్రీస్తు వారు కారు. **2.5%** క్రైస్తవులని పేరు పెట్టుకొన్నవారు. గుడులకు, సహవాసాలకు క్రమము తప్పక హాజరయ్యేవారు, సువార్తను చాటవలసినదిగా ఉత్తర్వు పొందిన సువార్తికులు, శిష్యులు, విశ్వాసులు. మన ప్రస్థానం గుడి గోడలేనా? చెట్టెక్కి క్రీస్తును చూడగోరు పొట్టి జక్కయ్యల ఇండ్లకు పోయి వారి యింటికి రక్షణ కొని పోవుటకాదా!

## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 2,000 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి సి.హెచ్.సుభాషిణి, గుడివాడ, కృష్ణాజిల్లా | రూ. 1000 |
| శ్రీ కె. ఐజక్ ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. 1000 |
| పేరు తెలీదు (21-2-18 తేది) బ్యాంక్ అకౌంట్ | రూ. 1000 |
| శ్రీమతి రాజ్యలక్ష్మి, భోపాల్ | రూ. 1000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూథియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |
| శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ | రూ. 500 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 500 |
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. 500 |
| పాస్టర్.టి.రమేష్ అబ్రాహాము, పెన్నాడ, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. ఇమ్మానియేలు, విజయవాడ | రూ. 500 |
| శ్రీమతి గ్రేస్ మంజుల, బెంగళూర్ | రూ. 500 |
| పేరు తెలీదు (తేది12-10-17) బ్యాంక్ అకౌంట్ | రూ. 400 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం | రూ. 300 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. 300 |
| శ్రీ బాలాజీరావు సింథియా, వైజాగ్ | రూ. 300 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యలగూడెం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 200 |
| శ్రీ యం. ఐజక్, దాసన్నపేట, విజయనగరం | రూ. 200 |
| శ్రీమతి కె. హేమాబాబ్జి, భీమవరం | రూ. 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి,తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ సి.హెచ్.రామక్రిష్ణ, ఏలూరు, ప.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ కె.రవికుమార్, హైదరాబాదు | రూ. 200 |
| శ్రీ కె.వి.వి.రమణ, గండేపల్లి, తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ యం. అబ్రాహాము, తాడేపల్లి, గుంటూరు | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.7-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.15-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| శ్రీ టి. మరియబాబు, గొట్టిపాడు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 200 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| యు. మేరి సలోమి, సిరివెళ్ళ, కర్నూలు జిల్లా | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జడ్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |

శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా రూ. 150
శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా రూ. 150
శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా రూ. 150
శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ రూ. 150
వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ రూ. 150
శ్రీ టి. మధుసూధన్, గుంటూరు రూ. 150
పాస్టర్ బి. జెకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా రూ. 100

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**

**బైబిల్ క్విజ్ - 43 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **కుమారి యు. ప్రేమలత**, సిరివెల్ల. కర్నూల్ జిల్లా
2) **శ్రీ టి. చిన్నా ,** మల్కీపురం, తూ.గో.జిల్లా
3) **శ్రీ జె. జయరాములు,** కాకినాడ
4) **శ్రీమతి వై. కెజియా సత్యసారధి,** హైదరాబాదు
5) **సూజన్న వెస్లీ,** ఆకివీడు, ప.గో జిల్లా
6) **జి. రోజమ్మ,** ప్రసాద్‌నగర్, వేటపాలెం, ప్రకాశంజిల్లా
7) **శ్రీ కె. బెంజిమెన్,** విజయవాడ, కృష్ణా జిల్లా
8) **శ్రీ వెంకటయ్య,** కర్ణాటక.
9) **శ్రీ కె. అప్పలస్వామి,** దాకమర్రి, విశాఖపట్నం జిల్లా
10) **శ్రీ హోసన్న,** కడప


## క్రిస్మస్ స్పెషల్ బైబిల్ క్విజ్ జవాబులు

**1.** యెషయా 7:14 (మత్తయి 1:23) **2.** గలిలయలోని నజరేతు నుండి (మార్కు 1:9) **3.** మూడు నెలలు (లూకా 1:56) **4.** బేత్సయిదా (యోహాను 1:44) **5.** అర్కెలా (మత్తయి 2:22-23) **6.** అల్ఫయి (మార్కు 2:14) **7.** పెనూయేలు (లూకా 2:36) **8.** నికోదేము (యోహాను 3:1) **9.** ద్వితీయోపదేశకాండము 8:3 (మత్తయి 4:4) **10.** దెకపోలి (మార్కు 5:20) **11.** నాయీను (లూకా 7:11) **12.** యవల పిండితో చేసిన రొట్టెలు (యోహాను 6:9) **13.** 42 తరములు (మత్తయి 1:17) **14.** గ్రీసు దేశస్థురాలు (మార్కు 7:26) **15.** మరియ గురించి మార్తతో (లూకా 10:41,42) **16.** నాలుగు దినములు (యోహాను 11:17) **17.** పేతురు (మత్తయి 17:24-27) **18.** జెబదయి (మార్కు 10:35) **19.** బేత్పగే, బేతనియ (లూకా 19:29) **20.** కయప (యోహాను 18:14)

## ఈ నెల ప్రశ్న -జనవరి-2019

**ఏమి చేయుట దేహమునకు ఆయాసకరము?**

(ప్రసంగి) (రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/-లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**డిసెంబర్ నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**

జవాబు : ధనము (సామెతలు 27:24)

1) యు. ప్రేమలత, సిరివెల్ల 2) కె.లక్ష్మీప్రియ, ఒంగోలు 3) టి.చిన్నా మల్కీపురం, 4) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా 5) శ్రీమతి వై. కెజియా సత్యసారధి, హైదరాబాదు 6) శ్రీ జె. జయరాములు, కాకినాడ, తూ.గో.జిల్లా

### చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 44

(యిర్మీయా 25 నుండి 44 వరకు)



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. ఏ స్థలములు యెహోవా కోపాగ్ని చేత పాడాయెను? (యిర్మీయా 25అ)
2. ఊరియా ఎవరి కుమారుడు? (26అ)
3. యెహోయాకీము కుమారుని పేరేమిటి? (27అ)
4. “ఈప్రజలను అబద్ధమును ఆశ్రయింపజేయుచున్నావు” అని యిర్మీయా ఎవరిని గూర్చి చెప్పెను? (28అ)
5. అబద్ధప్రవచనములు ప్రకటించు కోలాయా కుమారుని పేరేమిటి? (29అ)
6. “నేను నీకు ఆరోగ్యము కలుగజేసెదను నీ గాయములను మాన్పెదను” రిఫెరన్స్ ఏమిటి? (30అ)
7. వారి మనస్సులలో నా -----ఉంచెదను. పూరించుము (31అ)
8. “నేను యెహోవాను, సర్వశరీరులకు దేవుడను, నాకు అసాధ్యమైనదేదైన నుండునా” రిఫెరెన్స్ ఏమిటి? (32అ)
9. “యెహోవా మంచివాడు” రిఫెరన్స్ ఏమిటి? (33అ)
10. యూదా పట్టణములలో ప్రాకారములుగల పట్టణములుగా మిగిలియున్నవి ఏవి? (34అ)
11. రేకాబు కుమారుని పేరేమిటి? (35అ)
12. బారూకు నొద్దకు పంపబడిన నెతన్యా కుమారుడెవరు? (36అ)
13. బెన్యామీను గుమ్మము దగ్గరున్న కావలివారి అధిపతి పేరేమిటి? (37అ)
14. యెరూషలేము పట్టబడువరకు బందీగృహశాలలో ఉన్నది ఎవరు? (38అ)
15. రాజదేహ సంరక్షకుల అధిపతి పేరేమిటి? (39అ)
16. ఇష్మాయేలును గూర్చి నీవు అబద్ధమాడుచున్నావు అని ఎవరు ఎవరితో అనిరి? (40అ)
17. యోహానాను చేతి నుండి తప్పించుకున్న ఎనమండుగురు ఎవరి యొద్దకు పారిపోయిరి? (21అ)
18. “నేను మీకు చేసిన ----గూర్చి సంతాపమొందియున్నాను” పూరించుము?(22అ)
19. ఫరో నగరు ద్వారము ఎక్కడ ఉన్నది? (43అ)
20. ఐగుప్తు రాజు పేరేమిటి? (44అ)

**గమనిక :-** మీ జవాబులను **SMS/Whatsapp**ద్వారా కూడా పంపవచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **“బైబిల్ క్విజ్-44”** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి “నా దూత” (బాప్తిస్మమిచ్చు యోహాను కథ) అను పుస్తకము (వెల రూ. 50/-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

## ప్రకటన

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవకథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**